K. YUGANDHAR SHETTY
Cell: 9848823838
7207047149
VASAVI EXPRESS
INTERNATIONAL COURIERS & LOGISTICS
E-mail: yuga792@gmail.com
# 7-1-61/8, Daram Karam Road, Beside GHMC Ground,
Ameerpet, Hyderabad - 500016, T.S., INDIA

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 202, పేజీలు - 09

ఆదివారం, అక్టోబర్ 22, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY
CELL 9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

## కమలం-గులాబీ కలిసే ప్రయాణం.?

### తెలంగాణలో కుమ్మక్కు రాజకీయం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కుమ్మక్కు రాజకీయాలు మొదలయ్యాయా అంటే అవుననే సమాధానం వస్తోంది విశ్లేషకుల నుంచి ముచ్చటగా మూడోసారి సీఎం కావాలనుకుంటున్న కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఈసారి ఎలాగైనా ఎగలవాలనుకుంటున్నారు. రాజకీయ వ్యూహ రచనలో దిట్ట అయిన కేసీఆర్ తాజాగా కుమ్మక్కు రాజకీయానికి తెరతీసినట్లు తెలుస్తోంది. ఎన్నికల షెడ్యూల్‌కు నెల ముందే అభ్యర్థులను ప్రకటించిన కేసీఆర్ రేసులో ముందు ఉన్నట్లు సందేశం పంపారు. తర్వాత మేనిఫెస్టోను కూడా విడుదల చేశారు. అందరికంటే ముందే బీఫారాలు ఇచ్చేశారు. ప్రచార సమరంలోకి కూడా దిగేశారు. అయితే ప్రచారంలో కేవలం కాంగ్రెస్‌ను మాత్రమే గులాబీ బాస్ టార్గెట్ చేస్తున్నారు. కాంగ్రెస్ ఒక్కటే తమ ప్రత్యర్థి అన్నట్లు వ్యవహరిస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ అధికార బీఆర్ఎస్‌ను టెన్షన్ పెడుతోంది.

**మారిన గులాబీ బాస్ వైఖరి**

కేసీఆర్ మాటలను గత ఏడాదిగా గమనిస్తున్న వారికి ఆయన తీరులో తేడా కొట్టొచ్చినట్టుగా కనిపిస్తుంది. జాతీయ రాజకీయాల మాట ఆయన మదిలో మెదలిన నాటినుంచి కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోదీపై, భారతీయ జనతా పార్టీపై విచ్చలవిడిగా విరుచుకుపడడం ప్రారంభించారు. భారతీయ జనతా పార్టీ కారణంగా దేశం మొత్తం సర్వనాశనం అయిపోతున్నదనే ప్రచారాన్ని ముమ్మరంగా ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి ప్రయత్నించారు. తెలంగాణ ఈ పదేళ్లలో సాధించిన ప్రగతి యావత్తూ తన రెక్కల కష్టమేనని, కేంద్రప్రభుత్వం తెలంగాణకు పూర్తిగా ద్రోహం

6లో ▶

## దేశ వ్యాప్తంగా మోదీ డ్రైవ్

- మోదీ సర్కార్ మెగా ప్లాన్
- 2024 లోక్‌సభ ఎన్నికలకు సిద్ధం అవుతున్న మోదీ సర్కార్
- వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర పేరుతో కొత్తగా మెగా డ్రైవ్
- 6 నెలల్లో 2.7 లక్షల గ్రామాల్లో అర్హులకు సంక్షేమ పథకాలు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కేంద్రంలో హ్యాట్రిక్ కొట్టాలని భావిస్తున్న నరేంద్ర మోదీ ప్రభుత్వం గ్రామ స్థాయి నుంచి ఎన్నికల ప్రణాళికను రూపొందించేందుకు సిద్ధం అయింది. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గ్రామాల స్థాయిలో ఉన్న ప్రజలందరికీ చేరువ చేసేలా ఒక పెద్ద డ్రైవ్ చేపట్టనుంది. ఆరు నెలల పాటు కొనసాగనున్న ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా గ్రామాల్లో ఉన్న సంక్షేమ పథకాల అర్హులను గుర్తించి వారికి అవి అందేలా ఒక భారీ

6లో ▶

## లోకేశ్ కన్నీరు, భువనేశ్వరి యాత్ర ఖరారు

### - పొత్తుపై కీలక వ్యాఖ్యలు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** నారా లోకేష్ కన్నీరు పెట్టుకున్నారు. పార్టీ సమావేశంలో చంద్రబాబు అరెస్ట్ గురించి ప్రస్తావన చేస్తూ ఎమోషనల్ అయ్యారు. ఏ తప్పు చేయకున్నా చంద్రబాబును జైల్లో పెట్టారన్నారు. తమ ఆస్తులన్నీ బహిర్గతం చేశామని డబ్బే సంపాదించాలని చంద్రబాబే భావిస్తే రాజకీయాలు అవసరం లేదని చెప్పుకొచ్చారు. చంద్రగిరి నుంచి భువనేశ్వరి నిజం గెలవాలి యాత్ర వచ్చే వారం ప్రారంభం కానుంది. నవంబర్ 1 నుంచి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ పునః ప్రారంభించనున్నారు.

**160 స్థానాలు ఖాయం**

టీడీపీ రాష్ట్ర విస్తృస్థాయి సమావేశంలో లోకేష్ కీలక ప్రసంగం చేసారు. తప్పు చేయకున్నా ప్రజల కోసం పోరాడిన టీడీపీ అధినేత చంద్రబాబు అంటూ లోకేష్ కంటతడి

6లో ▶

## రెండో జాబితాకు రెండు, మూడు రోజులు

### - మరోసారి స్క్రీనింగ్ కమిటీ కసరత్తు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ఎన్నికలు దగ్గర పడుతుండడంతో కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థల ఎంపికలో తీరిక లేకుండా ఉంటున్నాయి. కాంగ్రెస్ నుంచి మొదటి జాబితా విడులైంది. రెండో జాబ్డి కోసం ఆశావహులు ఎదురు చూస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణ అభ్యర్థుల జాబితాపై శనివారం మరోసారి కసరత్తు చేస్తోంది. కేసీ వేణుగోపాల్ తో స్క్రీనింగ్ కమిటీ సభ్యులు భేటీ అయ్యారు. వామపక్షాలకు చెరో 2 సీట్లపై ఇప్పటికే అవగాహన కుదిరినట్లు సమాచారం. సిపిఎంకు ఇచ్చే సీట్ల వ్యవహారం

6లో ▶

## ఎన్నికల వేళ బీజేపీ కీలక నిర్ణయం

### - తెర పైకి బండి సంజయ్



హైదరాబాద్ : తెలంగాణ ఎన్నికల రాజకీయం రంజుగా మారుతోంది. ఎత్తులు పై ఎత్తులతో పార్టీలు ఎన్నికల బరిలోకి దిగుతున్నాయి. ప్రచారంలో బీఆర్ఎస్ ముందు

6లో ▶

## ఏపీ హైకోరు న్యాయమూర్తులుగా నలుగురి ప్రమాణ స్వీకారం

6లో ▶







# బీఆర్ఎస్ బిగ్-3 కోసం కాంగ్రెస్ స్కెచ్

## - రివేంజ్ తీర్చుకుంటారా.? బూమరాంగ్ అవుతుందా.?

- బీఆర్ఎస్ పెద్దలను టార్గెట్ చేసిన కాంగ్రెస్ పార్టీ
- కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌లపై ఎంపీలను బరిలోకి దింపే యోచన
- గతంలో ఈ ముగ్గురు నేతలకు బీఆర్ఎస్‌తో చేదు అనుభవం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ఎన్నికల వేడి పెరుగుతోంది. మూడు ప్రధాన పార్టీలు ప్రచార జోరు పెంచాయి. బీఆర్ఎస్ తరఫున కేసీఆర్ రంగంలోకి దిగగా.. కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ప్రచారంలో పాల్గొంటున్నారు. బీజేపీ నుంచి కేంద్ర మంత్రులు, పార్టీ అగ్రనేతలు తెలంగాణను చుట్టేస్తున్నారు. మరోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని బీఆర్ఎస్ భావిస్తుండగా ఈసారి ఎలాగైనా కేసీఆర్‌ను గద్దె దించాలని కాంగ్రెస్ పట్టుదలతో ఉంది. గతంతో పోలిస్తే దూకుడుగా కనిపిస్తోన్న కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్‌ను ఓడించడం కోసం సర్వశక్తులు ఒడ్డుతోంది. హస్తం నాయకత్వం గెలుపు వ్యూహాలకు పదును పెడుతోంది. అందులో భాగంగా బీఆర్ఎస్ పార్టీని దెబ్బతీయడం కోసం అధికార పక్షంలోని టాప్-3 నేతలను కాంగ్రెస్ పార్టీ టార్గెట్ చేసినట్లు తెలుస్తోంది. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులకు వారి సొంత నియోజకవర్గాల్లో గట్టి పోటీ ఇవ్వడం కోసం ఆయా స్థానాల్లో తమ పార్టీకి చెందిన అగ్ర నేతలను కాంగ్రెస్ బరిలోకి దింపే దిశగా ఆలోచనలు చేస్తోందని సమాచారం. కేసీఆర్ గజ్వేల్‌తోపాటు కామారెడ్డి నుంచి పోటీ చేస్తానని ప్రకటించారు. ఇప్పటికే గజ్వేల్‌లో నర్సారెడ్డిని అభ్యర్థిగా ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో గులాబీ బాస్‌కు ప్రత్యర్థిగా టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని బరిలోకి దింపాలని భావిస్తోంది. సిద్ధిపేటలో హరీశ్ రావుకు పోటీగా నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డిని సిరిసిల్లలో కేటీఆర్‌కు ప్రత్యర్థిగా కోమటిరెడ్డి వెంకటరెడ్డిని రంగంలోకి దింపే యోచనలో హస్తం పార్టీ ఉందట.కాంగ్రెస్ పార్టీకి చెందిన ఈ ముగ్గురు ఎంపీలు తమ తమ స్థానాల నుంచి పోటీ చేయడంతోపాటు బీఆర్ఎస్ అగ్రనేతల స్థానాల్లోనూ పోటీ చేయనున్నారని తెలుస్తోంది. అయితే ఈ ముగ్గురు నేతలకు గతంలో చేదు అనుభవాలు ఉండటం గమనార్హం. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నుంచి పోటీ చేసిన రేవంత్ రెడ్డి ఓడిపోయారు. నల్గొండ నుంచి పోటీ చేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి సైతం ఓటమిపాలయ్యారు. మరోవైపు ఉత్తమ్ ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ తర్వాత ఎంపీగానూ గెలవడంతో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. దీంతో ఉత్తమ్ స్థానంలో హుజూర్‌నగర్ నుంచి ఆయన భార్య పద్మావతి పోటీ చేయగా ఓటమి ఎదురైంది. ఈ ముగ్గురు నేతలకు గతంలో ఉన్న చేదు అనుభవాలు ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ టాప్-3 నేతలపై ఎదురుదాడికి దిగుతుండటం గమనార్హం. వాస్తవానికి కామారెడ్డి టికెట్‌ను సీనియర్ నేత షబ్బీర్ అలీ ఆశిస్తున్నారు. కేసీఆర్, హరీశ్ రావు, కేటీఆర్‌లను వారి సొంత నియోజకవర్గాల్లో ఎదుర్కోవడం అంత తేలికేం కాదు. హరీశ్ రావు గత ఎన్నికల్లో లక్షకుపైగా మెజార్టీతో విజయం సాధించారు. కేటీఆర్ సిరిసిల్లలో 89 వేల మెజార్టీతో గెలిచారు. ఇక కేసీఆర్ తమ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తుండటం పట్ల కామారెడ్డి వాసుల నుంచి సానుకూల స్పందన వ్యక్తం అవుతోంది. ఈ పరిస్థితుల్లో వారిపై తమ పార్టీకి చెందిన రెడ్డి సామాజికవర్గ నేతలను కాంగ్రెస్ బరిలోకి దింపితే పోరు ఆసక్తికరంగా మారనుంది. ఈ ముగ్గురు నేతలను సాధ్యమైనంత వరకు వారి సొంత నియోజకవర్గాలకు పరిమితం చేయాలనేది కాంగ్రెస్ వ్యూహంగా కనిపిస్తోంది. అంతే కాదు బీఆర్ఎస్ టాప్-3 నేతలపై తమ అగ్ర నేతలను పోటీకి దింపడం ద్వారా ప్రజల దృష్టిని తమవైపు తిప్పుకోవచ్చని హస్తం పార్టీ భావిస్తుండొచ్చు. కానీ ఈ వ్యూహం బెడిసికొడితే ఆయా నేతలు సొంత నియోజకవర్గాల్లో ఇబ్బంది పడాల్సి రావొచ్చు. మరి కాంగ్రెస్ నిజంగానే ఈ వ్యూహాన్ని అమలు చేస్తుందా లేదా అనేది మరికొద్ది రోజుల్లో తేలనుంది.

# ఉమ్మడి నల్లగొండలో క్లీన్ స్వీప్ చేస్తాం

## - అన్ని సీట్లు మనవే

**నల్గొండ (ప్రశ్న న్యూస్)** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 స్థానాలకు 12 గెలువబోతున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ మన ఇంట్లో పుట్టిన కూతరికి పెళ్లి చేయాలంటే ఎంతో ఆలోచిస్తాం ఇచ్చే వ్యక్తి మంచొడా.? కాదా.? అని ఆలోచిస్తాం అని కేటీఆర్ తెలిపారు. ఒకటికి పదిసార్లు చెడు వ్యసనాలు ఏమైనా ఉన్నాయా? అని ఆలోచిస్తాం. మనింటి అమ్మాయిని వేరే ఇంటికి ఇవ్వాలంటేనే పది సార్లు ఆలోచించే మనం.. ఇంత కష్టపడి సాధించుకున్న ఈ రాష్ట్రాన్ని ఎవరి చేతుల పెట్టాలనేటప్పుడు ఆలోచించుకోవాల్నా.? వద్దా.? అని కేటీఆర్ అడిగారు. 46 రోజుల పాటు కాంగ్రెస్ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి, జైలు శిక్ష అనుభవించిన చెరుకు సుధాకర్ సహా, జిట్టా బాలకృష్ణ, ఏపురు సోమన్న, హర్ దీప్ రెడ్డి లాంటి వాళ్ళు పార్టీలో చేరడం గొప్ప విషయం అని కేటీఆర్ అన్నారు. నల్లగొండ జిల్లాలో 12కు 12 స్థానాల్లో బ్రహ్మాండమైన మెజార్టీతో గులాబీ జెండా ఎగురతదనే సంపూర్ణమైన విశ్వాసం వ్యక్తం చేస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. గ్రామాల్లో ఉన్నవారి వద్ద కూడా చర్చ పెట్టండి. తెలంగాణ ఎలా అభివృద్ధి చెందిందో వివరించండి. అడ్వాన్స్‌గా విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. మంచి విజయం నల్లగొండ జిల్లాలో రావాలని కోరుకుంటున్నాను అని కేటీఆర్ అన్నారు.సుధాకర్ అన్న సొంతింటికి రావడం సంతోషంగా ఉందన్నారు హరీశ్‌రావు. తెలంగాణ ఉద్యమంలో అగ్రభాగంలో ఉండి, కరుడుగట్టిన ఉద్యమకారుడిగా పని చేశారు. తెలంగాణ కోసం ఎంతో కష్టపడ్డవారు. ఇవాళ బాగా ఆలోచించి ఈ రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వం ఉంటేనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని నమ్మి, మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ పార్టీలో చేరారని మంత్రి కేటీఆర్ తెలిపారు. ఉద్యమకారులపై తుపాకీ గురి పెట్టిన వ్యక్తి.. ఉద్యమ ద్రోహి రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డేమో ఉద్యమ సమయంలో రాజీనామా చేయకుండా పారిపోయారు. వెన్నుచూపి పారిపోయిన వ్యక్తి కిషన్ రెడ్డి. తన ప్రాణాన్ని సైతం ఇవ్వడానికి సిద్ధపడ్డ నేత కేసీఆర్ అని తెలిపారు. నిన్న మొన్న రాహుల్ గాంధీ వచ్చిండు. బీజేపీకి వ్యతిరేకండగా పోరాడడమే నా డీఎన్ఏలో ఉన్నదని ఆయన తెలిపారు. రేవంత్ రెడ్డి డీఎన్ఏలో ఏమున్నదో కనుక్కోండి. ఏబీవీపీ, బీజేపీ, తెలుగుదేశం పార్టీ ఉన్నదా.? బీఆర్ఎస్ ఉన్నదా.? కాంగ్రెస్ ఉన్నదా.? ఆయన డీఎన్ఏలో ఏమున్నదని అడుగుతున్నానని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్ని పార్టీలు మారిండు ఆయన. మీ డీఎన్ఏ, ఆయన డీఎన్ఏ మ్యాచ్ అవుతదలేదు. అది సరి చేసుకోండి. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయిన దొంగను పక్కన పెట్టుకుని రాహుల్ అవినీతి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. రాహుల్ విషం చిమ్మే



ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ నిప్పులు చెరిగారు.కర్ణాటకలో ఐదు గంటల కరెంట్ కూడా వస్తలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని మంత్రి తెలిపారు. ఇది కాంగ్రెస్ పరిస్థితి. తెలంగాణను వచ్చి ఉద్ధరిస్తం అంటే మోసం చేయడం కాదా.? రాజస్థాన్, హిమాచల్‌లోనూ అదే పరిస్థితి. కేసీఆర్ పాలన గొప్పగా ఉంది. మాట మీద ఉండే నాయకుడు కేసీఆర్. మన మేనిఫెస్టోను, పథకాలను కాంగ్రెస్ కాపీ కొట్టింది. రైతుబంధు ఆలోచన సృష్టికర్త కేసీఆర్. కేసీఆర్ మళ్లీ గెలవాలి. మన తెలంగాణ అభివృద్ధిలో పరుగులు పెట్టాలి. కాంగ్రెస్ చేతిలో పెడితే తెలంగాణ ఆగమైపోతదనే విషయం గ్రహించాలని కేటీఆర్ సూచించారు.

# 72 మంది ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలోని 118 మంది ఎమ్మెల్యేలలో 72 మందిపై క్రిమినల్ కేసులు ఉండగా, 46 మందిపై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయని శనివారం ఓ నివేదిక వెల్లడించింది. అధికార భారత రాష్ట్ర సమితికి చెందిన 101 మంది ఎమ్మెల్యేలలో 58 శాతం మంది అంటే 59 మంది క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నారని నివేదిక పేర్కొంది. 119 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలలో 118 మంది నేర, ఆర్థిక, ఇతర నేపథ్య వివరాలను విశ్లేషించి అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్), తెలంగాణ ఎలక్షన్ వాచ్ ఈ నివేదికను విడుదల చేశాయి. ప్రస్తుత అసెంబ్లీలో సికింద్రాబాద్ నియోజకవర్గం ఒకటి ఖాళీగా ఉంది. 2018 అసెంబ్లీ ఎన్నికలకు ముందు అభ్యర్థులు సమర్పించిన అఫిడవిట్‌లు, ఆ తర్వాత నిర్వహించిన ఎన్నికల ఆధారంగా నివేదిక రూపొందించారు. ఏడుగురు ఎమ్మెల్యేలపై ఐపీసీ సెక్షన్ 307 కింద హత్యాయత్నానికి సంబంధించిన కేసులు, నలుగురు ఎమ్మెల్యేలపై మహిళలపై దాడులకు పాల్పడిన నేరాలకు సంబంధించిన కేసులు ఉన్నాయని నివేదికలో పేర్కొన్నారు. నలుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలలో ఒక ఎమ్మెల్యేపై ఐపీసీ సెక్షన్-376 కింద అత్యాచారానికి సంబంధించిన కేసు నమోదు అయింది.ఏఐఎంఐఎంకు చెందిన ఏడుగురు ఎమ్మెల్యేల్లో ఆరుగురు (86 శాతం), కాంగ్రెస్‌కు చెందిన ఆరుగురు ఎమ్మెల్యేల్లో నలుగురు (67 శాతం), బీజేపీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఇండిపెండెంట్ ఎమ్మెల్యేల్లో ఒకరు తమ అఫిడవిట్లలో తమపై క్రిమినల్ కేసులున్నట్లు ప్రకటించారు. అధికార బీఆర్ఎస్‌కు చెందిన 101 మంది ఎమ్మెల్యేలలో 38 (38 శాతం) మంది తమపై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నట్లు పేర్కొన్నట్లు నివేదికలో తెలిపారు. ఏఐఎంఐఎంకు చెందిన ఏడుగురు ఎమ్మెల్యేల్లో ఇద్దరు (29 శాతం), కాంగ్రెస్‌కు చెందిన ఆరుగురు ఎమ్మెల్యేల్లో ముగ్గురు (50 శాతం), బీజేపీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఇండిపెండెంట్ ఎమ్మెల్యేల్లో ఒకరు తమ అఫిడవిట్‌లలో తమపై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నట్లు ప్రకటించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు నవంబర్ 30న పోలింగ్ జరగనుంది. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరగనుంది. ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలోకి రావాలని చూస్తుండగా కాంగ్రెస్ కూడా రాష్ట్రంలో దూకుడుగా ప్రచారం చేస్తోంది.

# వియన్నా ఒప్పందానికి విరుద్ధమా.?

- 41 మంది దౌత్య సిబ్బందిని ఉపసంహరించుకున్న కెనడా
- వియన్నా ఒప్పందాన్ని ఉల్లంఘించినట్టు ఆరోపణలు
- భారత్ నిర్ణయంపై ఆందోళన వ్యక్తం చేసిన అమెరికా

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దౌత్య సిబ్బంది ఉపసంహరణకు సంబంధించి భారత్‌తో నెలకున్న వివాదంలో కెనడాకు అమెరికా, బ్రిటన్ మద్దతు ప్రకటించాయి. దౌత్యవేత్తల సమానత్వంపై వియన్నా ఒప్పందాన్ని భారత్ ఉల్లంఘించిందని ఆరోపించాయి. భారత్‌లో కెనడా తన దౌత్యపరమైన ఉనికిని తగ్గించుకోవాలని పట్టుబట్టవద్దని ఇరు దేశాలూ భారత్‌కు సూచించాయి. ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యపై కెనడా ప్రధాని వ్యాఖ్యలతో మొదలైన దౌత్య యుద్ధం తారాస్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో 41 మంది దౌత్యవేత్తలను ఉపసంహరించుకోవాలన్న భారత్ ఆదేశాలపై అమెరికా, యూకే ఆందోళన వ్యక్తం చేశాయి. 'విభేదాలను పరిష్కరించడానికి సంబంధిత రాజధానులలో కమ్యూనికేషన్, దౌత్యవేత్తలు అవసరం. అనేక మంది కెనడా దౌత్యవేత్తలు భారత్‌ను విడిచిపెట్టడానికి కారణమైన న్యూఢిల్లీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో మేము ఏకీభవించడం లేదు' యూకే ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది. దౌత్య సంబంధాల విషయంలో 1961 వియన్నా ఒప్పందం ప్రకారం అన్ని దేశాలూ నడుచుకోవాలని తాము భావిస్తున్నట్లు బ్రిటన్ తెలిపింది. 'దౌత్యవేత్తల భద్రత, అందుకోసం అందించే అధికారాలు, రక్షణను ఏకపక్షంగా తొలగించడం వియన్నా ఒప్పంద సూత్రాలకు విరుద్ధం' అని పేర్కొంది.కెనడా దౌత్యవేత్తలను భారత్‌ను వెనక్కిరావడంతో చాలా ఆందోళన కలిగిస్తోందని బ్రిటన్ విదేశాంగ శాఖ వ్యాఖ్యానించింది. 'వివాదాల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో దౌత్యవేత్తలు అవసరం కెనడా దౌత్యపరమైన ఉనికిని తగ్గించాలని, నిజ్జర్ హత్య విషయంలో కెనడా దర్యాప్తునకు సహకరించాలని మేం భారత ప్రభుత్వాన్ని కోరాం దౌత్య సంబంధాలపై 1961 వియన్నా ఒప్పందం ప్రకారం కెనడా దౌత్య మిషన్ గుర్తింపు పొందిన సభ్యులకు లభించే అధికారాలు, రక్షణకు సంబంధించి భారత్ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తుందని మేము ఆశిస్తున్నాం అని తెలిపింది.నిజ్జర్ హత్య కేసులో కెనడా స్వతంత్ర దర్యాప్తులో భారత్‌ను నిరంతరం ప్రోత్సహిస్తూనే ఉన్నామని బ్రిటన్ వ్యాఖ్యానించింది. కాగా, దౌత్యవేత్తలపై అణిచివేతతో ఇరు



దేశాల్లోని లక్షలాది మంది ప్రజల సాధారణ జీవనాన్ని భారత ప్రభుత్వం కష్టతరం చేస్తోందని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపణలు చేశారు.ఖలీస్థాన్ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ గత జూన్ 18న బ్రిటిష్ కొలంబియా నగరం సర్రెలోని సిక్కు కల్చరల్ సెంటర్ వద్ద హత్యకు గురయ్యాడు. గుర్తుతెలియని వ్యక్తుల అతడిపై కాల్పులు జరిపి హతమార్చారు. ఈ హత్య వెనుక భారత్ ఏజెంట్ల పాత్ర ఉందంటూ కెనడా ప్రధాని గత నెలలో పార్లమెంట్ వేదికగా చేసిన ఆరోపణలు అంతర్జాతీయంగా కలకలం రేపాయి. ఈ ఆరోపణలు భారత్ తోసిపుచ్చింది. అప్పటి నుంచి ఇరు దేశాల మధ్య దౌత్యయుద్ధం మొదలై గతంలో ఎన్నడూలేని విధంగా సంబంధాలు దెబ్బతిన్నాయి.

## ప్రపంచంలోనే పూలను పూజించే గొప్ప పండగ బతుకమ్మ- డాక్టర్ కీర్తన యాదవ్



**శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న)** తెలంగాణ లో మహిళలు బతుకమ్మ పండుగ కులమతలకతీతంగా అత్యధిక సంఖ్యలో జరుపుకుంటారన్నారు. రంగురంగుల పువ్వులతో అలంకరించి ఆటపాటలతో తొమ్మిది రోజుల పాటు అద్భుతంగా బతుకమ్మ ఆడడం గొప్ప సంప్రదాయనికి ప్రతీక అని ఆమె కొనియాడారు.ఎంగిలి పూల బతుకమ్మ తో మొదలై, సద్దుల బతుకమ్మ తో సంబరాలు ముగుస్తాయిన్నారు. సంస్కృతి, సంప్రదాయం ఉట్టిపడే విందంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించడం తమకు ఆనందంగా ఉందని ఆమె అన్నారు.

## దేవీ నవరాత్రులు అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న )** దసరా పండుగను ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఆదర్శ్ నగర్ లో సునీల్ మెమోరియల్ భవన్ లో చండీ హోమం నిర్వహించిన అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం లింగంపల్లి విలేజ్, రాజీవ్ గృహకల్ప మరియు వివిధ కాలనీలలో నెలకొల్పిన అమ్మవారి మండపాలను ప్రభుత్వ విప్ అరికపూడి గాంధీ తో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దేవి నవరాత్రులు నిష్టతో, భక్తి శ్రద్ధలతో జరుపుకున్న వారికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ్ నగర్ కాలనీ మాజీ కౌన్సిలర్ సోమదాస్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, ప్రసాద్, రామకృష్ణ మూర్తి, బసవలింగం, శివయ్య, మహేష్, సత్యనారాయణ, చింటూ, స్వరూపారాణి, వాణి, దీప, వాక్షయిని, వీణ, బాలమణి.గడ్డం రవి యాదవ్, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, సతీష్ గౌడ్, సుభాష్ రాథోడ్, కిషోర్ యాదవ్, సాయి దేవులపల్లి, కప్పి, సాయి యాదవ్, శశి కిరన్, విక్కీ, సాయి, వినయ్, నవీన్. రాజీవ్ గృహకల్ప చంద్రకళ, కళ్యాణి, , దుర్గేష్, చరణ్, కాశి, బసవరాజు, చిన్న, రాజు, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలకు బతుకమ్మ దసరా శుభాకాంక్షలు

### - స్వర్ణలతభాగ్యరాజ్ గ్రామసర్పంచ్.



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )** మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో జరగబోయే సద్దులబతుకమ్మ పండుగ సందర్భంగా గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ పాలకవర్గానికి కో ఆప్షన్ సభ్యులకు మరియు గ్రామప్రజలకు గ్రామమహిళలకు గ్రామయువకులకు బతుకమ్మశుభాకాంక్షలు అమ్మలకు అక్కలకు చిన్నలకు పెద్దలకు గ్రామప్రజలకు అందరికీ దసరా శుభాకాంక్షలు తంగేడు పూవుల్లు తంబాలమంతాతీరొక్క రంగుల్లో తీరిచ్చినా పువ్వుతీరొక్క రంగుల్లో తీరిచ్చినా పువ్వుబంగారు చీరలు బాజారులన్నీబతుకమ్మ పండుగ నా తెలంగాణ నా తెలంగాణబంతి పువ్వుల తోట నా తెలంగాణ నా తెలంగాణ కొత్త బట్టలు గట్టి కోటి ముచ్చట్లుపాలపిట్టల జూసి పడుచు సప్పట్లుపాలపిట్టను చూసి పడుచు సప్పట్లుజొన్న కర్రల జెండ జోరున్నదేమిజొన్న కర్రల జెండ జోరున్నదేమిఆలాయ్ బాలాయ్ దీసే నా తెలంగాణ నా తెలంగాణజమ్మి పంచిన ఆర్తి నా తెలంగాణ నా తెలంగాణ.

# మా పార్టీ అభ్యర్థులు ఎవరు?

- బీఆర్ఎస్ ప్రచారం చేస్తుంది..మేము ఏం చేయాలి.?
- ఆందోళనలో కాంగ్రెస్, బీజేపీ, పార్టీల అభిమానులు..



**జూలూరుపాడు (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ నోటిఫికేషన్ వెలువడిన నాటి నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లా తో పాటు, రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోలాహలం ప్రారంభమైంది. మొన్నటిదాకా కాంగ్రెస్, బీజేపీ పార్టీల అధిష్టానం టికెట్ ఆశిస్తున్న ఆశావాహుల నుండి దరఖాస్తులను స్వీకరించినన్ని రోజులు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నియోజకవర్గాల్లో టికెట్ ఆశిస్తున్న వారితో కొంత సందడి కనిపించింది. బీఆర్ఎస్ పార్టీ మాత్రం ఉమ్మడి జిల్లాలోని నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించడంతో అక్కడ ఆపార్టీ శ్రేణులు తమ అభ్యర్థిని గెలిపించాలంటూ ఇంటింటా వాడవాడల ప్రచారం చేస్తున్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ, బీజేపీ పార్టీ ఇంకా అభ్యర్థులను ప్రకటించలేదు. అదేవిధంగా, వైరా నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్ట పొత్తులో భాగంగా సిపిఎం కి కేటాయిస్తున్నారనే ప్రచారం తెరమీదకి రావడంతో కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఆశిస్తున్న అభ్యర్థులు కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు, ఇటు బీజేపీ ఇంకా అభ్యర్థులను అధికారికంగా ప్రకటించలేదు. దీంతో ఆ పార్టీలకు చెందిన కార్యకర్తలు అభిమానులు తాము ఎవరి తరఫున ప్రచారం చేయాలో అనే పాలు పోకుండా, మా పార్టీ అభ్యర్థులు ఎవరు అని ఆలోచనలో పడ్డారు. అధిష్టానం తొందరగా అభ్యర్థులను ప్రకటించాలని కోరుతున్నారు..

### ఆందోళనలో టికెట్ ఆశిస్తున్న అభ్యర్థులు..!

బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుండి టికెట్ ఆశిస్తున్న అభ్యర్థులు తమ పేర్లు ఇంకా కరారు కాకపోవడంతో ఆందోళనలో ఉన్నట్లు తెలుస్తుంది. టికెట్ ఆశిస్తున్న వారు ఇంకా ఎన్ని రోజులు కార్యకర్తల, నాయకుల వెంబడే తిరగాలనా. ప్రజలలోకి ఎప్పుడు పోవాలి అనే నిరాశలో ఉన్నట్లు సమాచారం. ధైర్యం చేసి ప్రజలలోకి వెళ్లి, కొంత ఖర్చు పెట్టుకుని ప్రచారాన్ని చేసినా.తీరా చివరికి టికెట్ రాకపోతే ఇటు పరువు పోతుందని, ఆటు ధనం వృధా అవుతుందనే ఆలోచనతో టికెట్ ఆశిస్తున్న అభ్యర్థులు పాలు పోనీ స్థితిలో ఉన్నట్లు సమాచారం పైగా కమ్యూనిస్టులు పొత్తుతో కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఆశిస్తున్న అభ్యర్థులకు భంగపాటు తప్పదని చర్చించుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీకి పోటీని ఇవ్వాలంటే వెంటనే తమ పార్టీలకు చెందిన అభ్యర్థులను ప్రకటించాలని బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు, నాయకులు అధిష్టానాన్ని కోరుతున్నారు..

## దుర్గామాత ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**- బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పుట్ట మధుకర్**



**మంథని( ప్రశ్న న్యూస్ )** దేవీశరన్నవరాత్రోత్సవాల్లో బాగంగా కమాన్‌పూర్ మండలంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, పుట్ట మధూకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని జూలపల్లి, కమాన్ పూర్,గుండారం,పేరపల్లి, రొంపికుంట,నాగారం లలో ప్రతిష్టించిన దుర్గామాతను ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటి సభ్యులు ఆయనకు ఘనస్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఆయన వెంట పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో మొవ్వ సత్యనారాయణ



**శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న)** మియాపూర్, శేరిలింగంపల్లి డివిజన్లలో శ్రీమిత్ర యూత్, మాతా యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో దుర్గామాత శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా నిర్వాహకులు ఆహ్వానం మేరకు ముఖ్య అతిధిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మొవ్వా సత్యనారాయణ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి కృప ఆశీర్వదంతో తెలంగాణలోని ప్రతి ఒక్కరు సుఖశాంతులతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో శాంతి భూషణ్ రాజు శెట్టి, రెడ్డి ప్రసాద్, బొట్టు కిరణ్, శ్రవణ్ పాండే, ప్రశాంత్, జిత్తు,గిరి,బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలీసు అమరవీరుల స్మారక దినోత్సవం



**నల్గొండ(ప్రశ్న న్యూస్)** నల్లగొండ లోని పోలీస్ హెడ్ క్వార్టర్ లో పోలీస్ అమర వీరుల స్తూపనికి సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ కేశవులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య రాక్షణే పరమావధి గా, సమాజ శ్రేయస్సే ఊపిరిగా, ప్రజల కొరకు మీ ప్రాణాలనే పణంగా పెట్టిన పోలీస్ యోధులా సేవ వెలకట్టలేని దని కొనియాడారు.ఈ కార్యక్రమం లో ఎండి అలీ,షకీర్,శ్రీనివాస్, శేఖర్,రాఘవ రెడ్డి, సుందర్, రాము,పోలీస్ సిబ్బంది,సమాచార హక్కు పరిరక్షణ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రులలో అమ్మను పూజిస్తే విశేషఫలం సిద్ధిస్తుంది



నాగోల్ (ప్రశ్న న్యూస్) దసర, దుర్గాదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల నేపద్యంలో ప్రతి రోజు దుర్గామాత అవతారాల అలంకరణలో ప్రజలకు దర్శనమిస్తు అనుక్షణం భక్తులను కంటికి రెప్పలా కాపాడుతుంది. శరన్నవరాత్రుల్లో భాగంగా నాగోల్ పరిధిలోని సాయినగర్ కాలనీలో నివాసముండే రాయప్రోలు పవన్ కుమార్ తన స్వంత నివాసంలో అమ్మవారికి విశేష పూజాధికాలను నిర్వహిస్తతున్నారు ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతు లోక కళ్యాణార్థం ప్రతిరోజు నిత్యాభిషేకం,చండీ పారాయణ పఠనం చేస్తు ప్రజలంతా సుభిక్షంగా ఉండేలా కరుణించాలని ప్రార్థిస్తున్నామని తెలిపారు. దుర్గా శరన్నవరాత్రుల నేపద్యంలో అమ్మవారిని వివిధ అంలంకరణలో భక్త శ్రద్దలతో పూజిస్తే ఆ చల్లని తల్లి అనుగ్రహం సిద్దిస్తుందని తెలిపారు. ఇక వచ్చే కార్తీక మాసంలో నెల రోజుల పాటు గోత్ర నామాలతో అభిషేకం నిర్వహించబడతాయని ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సిఎన్టి ప్రజలారా

# డోంట్ "వర్రీ" విజయకుమార్

**- ఏ420కెసిఆర్. బీజేపీ అభ్యర్థి వర్రి ఆరోపణలు - కాంటోన్మెంట్ బరిలో తులసిరాం విజయ్ కుమార్**

**- 1969 లో నా తండ్రి తెలంగాణ కోసం పోరాడిన చరిత్ర మాది**

**- పోరాటంతో సాధించుకున్న తెలంగాణలో కోట్లు కోళ్లగొట్టిన కెసిఆర్ కుటుంబం - ఒక్క ఛాన్స్ కాంటోన్మెంట్ ప్రజకు వర్రి విజ్ఞప్తి**

బకంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కాంటోన్మెంట్ నియోజకవర్గంలో పార్టీలకు అభ్యర్థుల ఎంపిక తలనొప్పిగా మారింది.దీనితో ఇప్పటి వరకు అభ్యర్థుల ఎంపిక జరగకపోవడం పలు అనుమానాలుకు దారితీస్తుంది. కేంద్ర ఎన్నికల అధికారి నోటిఫికేషన్ విధుల చేసి రెండు వారాలు సమీపిస్తున్న అధికార పార్టీ తప్ప కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటన చేయక పోవడం శోచనీయం.సికింద్రాబాద్ కాంటోన్మెంట్ లో ప్రచారంలో కారు జోరు హెూరేతిస్తుంది. కాంగ్రెస్, బీజేపీతో పాటు ఇతర పార్టీలు అభ్యర్థులు ఎంపికలో ఎలాంటి పురోగతి కనిపించక పోవడంతో, బీజేపీ అభ్యర్థులు ఆశావాహులు సికింద్రాబాద్ కాంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి రెండు అంకెల సంఖ్య తో రాష్ట్ర నాయకుల దృష్టిలో లో ఉండడం వారు ప్రకటన చేయక పోవడం ఆశావాహుల్లో ఉత్కంట రేకిస్తుంది.ఈ నేపథ్యంలో దివంగత నేత పార్లమెంట్ సభ్యులు తులసి రామ్ తనయుడు వర్రి తులసి రామ్ విజయ్ కుమార్ వయసు (54) బీజేపీ అభ్యర్థిగా సికింద్రాబాద్ కాంటోన్మెంట్ బరి లో ఉన్నానని నిన్న శనివారం నల్గొవార్డ్ బుసరెడ్డిగూడలో తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తెలిపారు.

### వర్రి రాజకీయ వారసత్వం..

వర్రి విజయ్ కుమార్ తండ్రి తులసి రామ్ 1959 నుంచి1971 వరకు కాటేదాన్ సర్పంచ్ గాను, రాజేంద్రనగర్ పంచాయతీ సమితి ప్రెసిడెంట్ సేవలు అందించారు.అలాగే 1969లో తెలంగాణ ప్రజా సమితి పార్టీ నుంచి పెద్దపెల్లి పార్లమెంట్ సభ్యుడుగా తొలిసారి చట్ట సభలో అడుగుపెట్టారని,అదేకకా రెండోసారి కాంగ్రెస్ పార్టీ నుంచి పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో కీర్తి శేషులు తెగులు దేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ పిలుపు మేరకు టీడీపీలో రాజకీయా సలహా దారులుగా తులసి రామ్. ఈ క్రమంలో పెద్దాయన ఆశీస్సులతో 1985లో టీడీపీ నుంచి నాగర్ కర్నూల్ పార్లమెంట్ నుంచి ఎన్నికైన చరిత్ర తమ కుటుంబంకే దక్కిందని వర్రి తులసి రామ్ విజయ్ కుమార్ గుర్తు చేశారు.పార్లమెంట్ హౌస్ లో తనదైనా శైలిలో ప్రశ్నోత్తర సమయంలో తన వాణి వినిపిస్తున్న నేపథ్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ మన్ననలు పొందిన చరిత్ర తన తండ్రిదే అను వివరించారు. అలాగే ఉప ప్రధాని డాక్టర్ బాబు జాగ్జీవన్ శిష్యులుగా గుర్తింపు పొందారు. అసలైన విషయం ఏమిటంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పార్లమెంట్ సభ్యులుగా ఉంటూ సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ ఏర్పాటుకు తన తండ్రి కృషి ఉందన్నారు.సికింద్రాబాద్ కాంటోన్మెంట్ ప్రజలు ఎదుర్కొంటున్న మౌళిక సమస్యలు,రాష్ట్ర ప్రభుత్వంతో ఇబ్బందులు తనకు తెలుసనీ, ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే నియోజకవర్గంను అభివృద్ధి చేసి చూపిస్తాని విజయ్ కుమార్ వెల్లడించారు.రక్షణ శాఖ నుంచి రావల్సిన 700 కోట్ల బకాయిలు,మరిన్ని నిధులు కేంద్రం నుంచి తీసుకొని వచ్చి ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తాని హామీ ఇచ్చారు.

### సాయన్న చేసింది ఏమి లేదు:వర్రి విమర్శలు



సికింద్రాబాద్ కాంటోన్మెంట్నియోజకవర్గం నుంచి ఐదు సార్లు ఎంపికైన సాయన్న చేసింది ఏమి లేదు, అంతా శూన్యం అని విమర్శలు చేయడంతో పాటు చుట్టుపక్కల అభివృద్ధి జరుగుతుంటే ఇక్కడ ఏం లేదని ఏద్దేవా చేశారు.అలాగే కాంగ్రెస్ నేత మాజీ మంత్రి శంకర్ రావు కూడా నియోజకవర్గంకు ఏం చేయలేదని ఆరోపించారు.

## లలితా త్రిపుర సుందరిగా అమ్మవారు



అమీర్ పేట్ (ప్రశ్న న్యూస్) దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత ఘనంగా జరుపుతున్నారు. రాష్ట్ర క్షయ శిక్షణ కేంద్రంలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంతో భక్తులకు దర్శనం ఇస్తు పూజలు అందు కుంటున్నారు. సృష్టి, స్థితి లయకారులైన త్రిమూర్తుల కంటే ముందు నుంచి ఉన్న అమ్మవారు కనుక త్రిపుర సుందరిగా సమస్త మండలంతో పూజలను అందుకుంటుంది. ఈ కార్యక్రమాలలో ఆలయ పూజారీ అనిల్, శాంత్ కుమార్, రవికుమార్ సంతోజు,గంగాధర్, శ్రావన్, పాల్గోనగా అలయ దర్మకర్త హరిక్రిష్ణ (చిన్న) మల్లేష్ కుటుంబ సమేతంగా పాల్గోని ప్రత్యేక పూజలతో పాటు యజ్ఞాన్ని నిర్వహించారు.

## పుట్ట మదన్న గెలుపు కోసం కష్టపడుతున్న పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్

**- మాజీ మండల్ వైస్ ప్రెసిడెంట్ వేల్పుల గట్టయ్య**



**మంథని( ప్రశ్న న్యూస్ )** మంథని నియోజకవర్గం లోని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బహుజన నాయకుడు శ్రీ పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు కాకర్ల పల్లె గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రతులను విడుదల చేసి గడపగడపకు టిఆర్ఎస్ మేనిఫెస్టోన పుట్ట మధు మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు లీడర్లకు దిశా నిర్దేశం చేయడం జరిగింది పుట్ట మధు ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో ఇప్పుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృత ప్రచారం చేయాలని పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ నుండి అనేక కార్యక్రమాలు నిర్వహించిన ఘనత మన ప్రియతమ నాయకులది టిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలపై కళ్యాణ లక్ష్మి. షాదీ ముబారక్. రైతుబంధు. రైతు బీమా. దళిత బంధు. బీసీ బందు. మైనారిటీ బందు. గృహలక్ష్మి అనేక పథకాలపై విస్తృతంగా ప్రజల ముందు ఉంచాలని ఈ విధంగా తెలియజేయడం జరిగింది. కాకర్ల పల్లె గ్రామంలో సిసి రోడ్లు మరియు రైతులకు పొలాలకు వెళ్లే రహదారి నిర్మాణం చేసిన ఘనత మన గౌరవనీయులు పుట్ట మధు గారిది అదేవిధంగా కాకర్ల పల్లె నుండి మంథని కి వెళ్లే రహదారిలో జనగలంతా వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేసిన ఘనత కూడా మన పుట్టమదన్నదే.. మంథని కి కూతవేటు దూరంలో ఉన్న సూరయ్య పల్లె గ్రామం జనగాలంత బ్రిడ్జి నిర్మాణం కాంగ్రెస్ నాయకులు చేయించలేదని మంథని మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ గౌడ్ అన్నారు. మన ప్రియతమ నాయకులు పుట్ట మధు బి.ఆర్.ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి పుట్ట మధుగారిని మంథని నియోజకవర్గ ఎమ్మెల్యేగా బారి మెజారిటీ తో గెలిపించాలని మండల పార్టీ అధ్యక్షుడు ఎగోలపు శంకర్ గౌడ్ అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపధ్యక్షుడు వేల్పుల గట్టయ్య సర్పంచ్ కన్నబోయిన పద్మ కొమురయ్య ఎంపీటీసీ చెరుకు తోట ఓదెలు గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్. బీసీ సెల్ ఉపా ధ్యక్షుడు ఆకుల మల్లేష్. కనుకయ్య యూత్ అధ్యక్షుడు ఆకుల సాయి. ఇ స్నంపల్లి బాపు. ఆటో సది గ్రామ ప్రజలు పుట్ట మదన్న అభిమానులు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంథనిలో పోలీస్ ఫ్లాగ్ డే



**మంథని (ప్రశ్నా న్యూస్ )** మంథని పోలీస్ స్టేషన్ లో ఎస్సై కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పోలీసు అమరవీరుల స్మృతి దినోత్సవం సందర్భంగా పోలీస్ స్టేషన్ ముందు నిర్మించిన అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై కిరణ్ కుమార్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు రాత్రనక పగలనక విధులు నిర్వహిస్తారని అన్నారు. ప్రజల ధనమాన ప్రాణాల ఆస్తుల పరిరక్షణలో నిజాయితీగా పనిచేస్తారని అన్నారు.1959లో చైనా భారత్ సరిహద్దు లడక్ ప్రాంతంలో జరిగిన యుద్ధంలో పదిమంది సి ఆర్ పి ఎఫ్ జవాన్లు పోరాటంలో అమరులయ్యారని తెలిపారు. అప్పటినుండి పోలీసు అమరవీరుల స్మృతి దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు.మంథని మండలం వెల్గల పహాడ్,మహా ముత్తారం మండలం దొబ్బల పాడు వద్ద నక్సల్స్ పేల్చిన మందు పాతర కు పోలీసులు మృతి చెందారని గుర్తు చేశారు .మంథని లక్కే పూర్ సమీపంలో నక్సల్స్ జరిపిన కాల్పుల్లో రాములు గౌడ్ ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉందన్నారు.పోలీసు అమరవీరుల స్థూపం వద్ద రాములు గౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన ఎస్పీ



జగిత్యాల(ప్రశ్న న్యూస్) అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా వాహన తనిఖీలు విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. కొడిమ్యల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన దొంగల మర్రి డిస్ట్రిక్ట్ బార్డర్ చెక్ పోస్ట్ ను జిల్లా ఎస్పి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తామని, నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంటుందని ఎన్నికల నియమావళి అమల్లోకి ఉన్నందున పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ జరుగుతుందని, ఎవరూ ఓటర్లను ప్రలోభపెట్టే ఏలాంటి చర్యల కు దిగవద్దని, పట్టుబడితే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామన్నారు. సరైన ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తం లో డబ్బులను తీసుకెళ్తే సీజ్ చేస్తామన్నారు. అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు, ఇతర అవసరాలకు డబ్బులను తీసుకెళ్తున్న వారు సరైన పత్రాలతో డబ్బులు తీసుకెళ్లాలని సూచించారు. నగదుకు సంబంధించిన తగిన ఆధారాలు, ధ్రువపత్రాలను వెంటే ఉంచుకోవడం ఉత్తమమని అన్నారు.చెక్ పోస్ట్ సిబ్బంది వాహనాల తనిఖీ పకడ్బందీగా నిర్వహించాలని, అప్రమత్త%శీ%గా వ్యవహరించాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు, సిబ్బందికి ఎస్పి సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు,ఎస్.ఐ అశోక్,పోలిసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు బర్త్ డే శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పీ వివేకానంద్ జన్మదినోత్సవం పురస్కరించుకుని శనివారం భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతీ అడుగు జనం కోసం... ప్రతీ క్షణం ప్రజల కోసం... అనేవిధంగా మన ఎమ్మెల్యే వివేకానంద్ పనిచేస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, త్వరలో జరుగబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలను ఒక ప్రకటనలో కోరారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన
# మంథని ఎమ్మెల్యే బి ఆర్

**- ఎస్అభ్యర్థి పుట్ట మధు**



**మంథని (ప్రశ్నన్యూస్ )** మంథని నియోజక వర్గం ముత్తారం మండలం మైదబండ, పొతారం, హరిపురం, కేశనపల్లి,ముత్తారం గ్రామాల్లో పలు కుటుంబాలను పరామర్శించిన మంథని నియోజకవర్గ భిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ వారి వెంట పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేకు బర్త్ డే శుభాకాంక్షలు తెలిపిన వార్డుమెంబర్ మసూద్



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కే.పీ వివేకానంద్ జన్మదినోత్సవం పురస్కరించుకుని శనివారం చింతల్‌లోని క్యాంప్ కార్యాలయంలో 125 గాజులరామారం డివిజన్, కైసర్‌నగర్ వార్డుమెంబర్ మసూద్ భాయ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా కట్ చేయించి, కార్యకర్తలతో స్వీట్లు పంచుకుని, పుష్పగుచ్ఛం, శాలువాలతో ఘనంగా సత్కరించి ఎమ్మెల్యేకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్‌లో ఎమ్మెల్యే మరెన్నో ఉన్నత పదవులకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జహంగీర్, సమీర్, కమలాకర్, ఫిరోజ్ ఖాజా, అల్తాఫ్ కుద్దూస్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు బర్త్ డే శుభాకాంక్షలు తెలిపిన కేఎస్సార్



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కే.పీ వివేకానంద్ జన్మదినోత్సవం పురస్కరించుకుని శనివారం ఆయన కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్‌లో ఎమ్మెల్యే మరెన్నో ఉన్నత పదవులకు చేరుకోవాలని శ్రీనివాస్‌రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నరసింహ యాదవ్, మహేష్ యాదవ్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## యువతలో దేశ భక్తిని పెంపొందిస్తున్న నెహ్రూ యువ కేంద్ర



**బద్వేలు** నా దేశం నా మట్టి అద్భుతమైన కార్యక్రమం అని ప్రతి ఒక్కరిలోనూ దేశభక్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని బద్వేలు రెవిన్యూ డివిజనల్ అధికారి ఆకుల. వెంకటరమణ అన్నారు. భారత ప్రభుత్వ కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖ ,నెహ్రూ యువ కేంద్ర,హెచ్.ఎ.ఆర్.డి.ఎస్. సంస్థ ఆధ్వర్యంలో బద్వేలు పట్టణంలో నా దేశం నా మట్టి కార్యక్రమం బద్వేలు నాగభూషణం డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో నిర్వహించారు. విద్యార్థులు, యువత జాతీయ జెండాలు పట్టుకొని నినాదాలు చేస్తూ బారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీవో మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ నా దేశం నా మట్టి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు.ఇలాంటి అధ్బుతమైన కార్యక్రమాన్ని రూపొందించిన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మనమందరం ధన్యవాదాలు తెలిపాలని అన్నారు. భారతదేశ చరిత్ర ,సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో ఘనమైనవి అని చెప్పారు. నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కె.మణికంఠ మాట్లాడుతూ ప్రతి గ్రామం నుంచి సేకరించిన మట్టిని ఢిల్లీలోని అమృత్వాటిక స్మృతి వనం ఏర్పాటు చేస్తారని తెలిపారు. ఈనెల 31వ తేదీన ఈ కార్యక్రమం దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహిస్తారని చెప్పారు. ప్రతి మండలం నుండి ఒకరు ఢిల్లీకి వెళతారని,కడప నుంచి కూడా వెళతారని తెలిపారు.ఎన్సిసి కమాండెంట్ ఆఫీసర్ వినయ్ రామచంద్ర మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు తమ సర్వస్వాన్ని త్యాగం చేశారని వారందరిని స్మరించుకోవాలని సూచించారు.మాజీ సైనికులు శ్రీనివాసులు, పెంచలయ్య లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బద్వేలు ఎంపీడీవో నూర్జహాన్, నాగభూషణం డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, హెచ్.ఎ.ఆర్. డి.ఎస్ సొసైటీ అధ్యక్షులు ఎర్రంపల్లి రవి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# స్వామిఅమ్మవార్ల సన్నిధిలో దసరా వైభోహొత్సవాలు

**- దేవస్థానం లో ప్రతీరోజు కుమారి పూజలు.**

**- నేడు మహాగౌరి అలంకరణ నందివహనం పై శ్రీ స్వామిఅమ్మవార్ల విహారం**

**- మల్లన్న సన్నిధిలో ప్రతిరోజు సాంస్కృత కార్యక్రమాలు**







**శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)** దసరా మహోత్సవాలలో భాగంగా ఏడవ రోజైన ఉదయం అమ్మవారికి ప్రాతఃకాల పూజలు, విశేష కుంకుమార్చనలు,నవావరణార్చనలు, జపానుష్టానాలు, పారాయణలు, సూర్య నమస్కారములు, చండీహోమం, పంచాక్షరి, భ్రామరి, బాలా జపానుష్టానములు, చండీపారాయణ, చతుర్వేద పారాయణలు, కుమారీపూజలు జరిపించబడ్డాయి.అదేవిధంగా రుద్రహోమం, రుద్రయాగాంగ జపములు, రుద్ర పారాయణలు జరిపించబడ్డాయి. అదేవిధంగా ఈ సాయంకాలం జపములు, పారాయణలు, నవావరణార్చన, కుంకుమార్చన, చండీ హోమం జరిపించబడుతాయి.రాత్రి 9.00 గంటల నుండి కాళరాత్రిపూజ, అమ్మవారి ఆస్థాన సేవ, సువాసినీపూజలు జరుగనున్నాయి.కుమారీ పూజదసరామహోత్సవాలలో భాగంగా ప్రతీరోజు కుమారీ పూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ కుమారిపూజలో రెండుసంవత్సరాల నుంచి పదిసంవత్సరాల వయస్సు ఉన్న బాలికలను పూలు, పండ్లు, నూతన వస్త్రాలను సమర్పించి పూజించడం జరుగుతోంది. కుమారి పూజ నవరాత్రి ఉత్సవాలలో ఒక ముఖ్యమైన సంప్రదాయం కాళరాత్రి అలంకారం ఈ నవరాత్రి మహోత్సవాలలో చేయబడుతున్న నవదుర్గ అలంకారాలలో భాగంగా శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తిని కాళరాత్రి స్వరూపంలో అలంకరింపజేయడం జరుగుతుంది. నవదుర్గ స్వరూపాలలో ఏడవ రూపం ఈ కాళరాత్రి. ఈ దేవి నల్లటి దేహఛాయతో జుట్టు విరియబోసుకొని పెడబొబ్బ నవ్వులతో రౌద్రరూపములో ఉంటుంది. ఈ దేవి చతుర్భుజాలను కలిగి ఉండి, కుడివైపున అభయహస్తం, వరద ముద్రను, ఎడమవైపు ఖడ్గము, లోహకంటకాన్ని ధరించి ఉంటుంది. కాళరాత్రి స్వరూపం చూడటానికి రౌద్రంగా ఉన్నప్పటికీ ఈమె ఎల్లప్పుడూ శుభ ఫలితాలనే ఇస్తుంది. అందుకే ఈమెను 'శుభంకరి' అని కూడా పిలుస్తారు.దసరా మహోత్సవాలలో ఏడవనాడు కాళరాత్రిదేవిని పూజించాలని చెప్పబడింది. కాళరాత్రి దేవి దుష్ట శక్తులను నాశనం చేస్తుంది. ఈ దేవిని కేవలం స్మరించనంత మాత్రమే భూత, ప్రేత, పిశాచాదులు భయపడి పారిపోతాయని, ఈ దేవిని ఆరాధించడం వలన భయాలనేవేవి ఉండవని,సర్వదా సాధకుడు ,భయదూరుడవుతాడని భక్తుల విశ్వాసం.గజవాహనసేవ ఉత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు నిర్వహిస్తున్న వాహనసేవలలో భాగంగా గజవాహన సేవ జరిపించబడుతుంది.ఈ వాహనసేవలో శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరింపజేసి, గజవాహనంపై వేంచేబు చేయించి పూజాదికాలు చేయబడుతాయి.




# దేవి పూజలు,హ్యాట్రిక్ కోసం యజ్ఞనాలు








కాంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్ ) కూకుట్ పల్లి నియోజకవర్గంలోప్రజలు అష్టైశ్వర్యాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందలనే ఆలోచనతో గత నలష్టై ఐదు రోజులు నియోజకవర్గంలో పాదయాత్ర చేసి ప్రజల సమస్యల్ని అక్కడిక్కడే పరిష్కరించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.ఈ నేపథ్యంలో తన అభిమానులు నిన్న శనివారం ప్రశాంతి నగర్ వరసిద్ధి వినాయక స్వామి గుడిలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొట్టు విష్ణు ఆధ్వర్యంలో చండి హోమం,రాజ్యశ్యామల హోమం నిర్వహించారు.విఘ్నలను దూరం చేసే ఆ ఘననాథున్ని స్మరించుకుంటూ యజ్ఞనాన్ని మొదలు పెడుతూ, అలాగే స్వామివారిని ఎమ్మెల్యే హ్యాట్రిక్ తో పాటు నగరంలో ఉన్న ఇరవై నాలుగు నియోజకవర్గంలో ఒకటైన కూకుట్పల్లి నియోజకవర్గం శాసనసభ్యుడు మాధవరం కృష్ణారావు కు అత్యధిక మెజారిటీ రావాలని మనస్ఫూర్తిగా కోరుకున్న కూకుట్ పల్లి ఏఎంసీ సభ్యులుబొట్టు విష్ణు.ఈ కార్యక్రమంలోముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాధవరం వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే కాంటోన్మెంట్ ప్రాంతంలో దేవి శరన్నవరాత్రులు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న మండప నిర్వాహకులు.. నిన్న శనివారం అమ్మవారి ఆలయాలు భక్తులుతో కిక్కిరిసి పోయాయి. ఆలయానికి విచ్చేసిన భక్తులు దూప దీప నైవేద్యాలతో పాటు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అలాగే బోయిని పల్లి డివిజన్ లో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ శ్రీ వైష్ణవి మాత ఆలయం పక్కన ఆనుకొని ఉన్న మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణా రావు గెలుపు ఖాయం, హ్యాట్రిక్ తో పాటు మెజారిటీ అత్యధిక ఉండాలని అమ్మవారి కి మొక్కులు చెల్లించారు. అలాగే రిటైల్ కూరగాయల మార్కెట్ అసోసియేషన్ కమిటీ చైర్మన్ మక్కలు సత్యనారాయణ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా మాత దేవాలయంలో శరన్నవరాత్రులు మొదలైనా నాటి నుంచి దీప దూప నైవేద్యం సమర్పించి,భక్తి శ్రద్దల తో భజన కార్యక్రమాలు నిర్వహిస్తూ, భవానిమాల ధరించిన స్వాములకు, భక్తులకు నిత్యాన్నదానం చేపట్టారు.ఈ కార్యక్రమంలో బోయిని పల్లి మాజీ చైర్మన్ నరేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మక్కల నర్సింగరావు, కార్మిక విభాగం ప్రధాన కార్యదర్శి పోచయ్య,వర్మ అశోక్,కిట్టు యాదవ్, యశ్వంత్, లోకేష్, రాజేష్,చిన్నా, శ్రీనివాస్ యాదవ్,డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, జనరల్ సెక్రటరీ హరినాథ్,జహంగీర్,మట్టి శీను,బర్రి యాదగిరి, మల్లేష్ యాదవ్, వేణుగోపాల్ రెడ్డి, కృష్ణా రెడ్డి,వాసు యాదవ్, ఉదయ రాణి, సరోజ,చారి చందు యాదవ్, డీజే సాయి, గణేష్, హిట్లర్,రాజు,వెంకట్, కానకదాస్, బోయిన్ పల్లి మార్కెట్ మాజీ సభ్యులు బాలరాజ్, నాగేష్, ఐలేష్, సంపత్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కే.ఎం. ప్రతాప్





కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్‌లో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అదేవిధంగా 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని విజయనగర్ కాలనీలో శ్రీ దుర్గాంభిక కాశీ విశ్వనాథ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ విచ్చేసి అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా కే.ఎం. ప్రతాప్ మాట్లాడుతూ గత తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి వివిధ అలంకరణలతో, భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని ఫ్రెండ్స్ యూత్, కాశీ విశ్వనాథ కమిటీలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు యాదన్న శశాంక్ గౌడ్, సాయి గౌడ్, హరిప్రసాద్, అశ్విన్, తేజ నాయుడు, శ్రీ దుర్గాంబిక కాశీ విశ్వనాథ ఉత్సవ కమిటీ అధ్యక్షురాలు జ్యోతి, మల్లెం శ్రీనివాస్ గౌడ్, మదన్ గౌడ్, పూతగాని నరసింహ, తోకల శ్రీనివాస్, తోట శ్రీనివాసులు, పిల్లి సుజాత, మమత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# శేర్లింగంపల్లి నియోజకవర్గంలో

# గెలుపు ఎవరిది.?

- రాష్ట్రంలోనే నెంబర్-1 నియోజకవర్గం
















**హైదరాబాద్ (సిటీ బ్యూరో- ప్రశ్న న్యూస్)** శేరిలింగంపల్లి నాడు ఓ గ్రామ పం చాయితీ, రాజేంద్రనగర్ సమితిలో భాగంగా ఉన్న శేరిలింగంపల్లిని 1987లో మున్సిపాలిటీగా ఏర్పాటు చేశారు. 13 గ్రామ పంచాయతీలు: 7 హమ్లెట్ విలేజ్ తో మున్సిపాలిటీగా శేరిలింగంప లి ఆవిర్భవించింది. 2005లో మున్సిపల్ రద్దు కావడంతో మూడేళ్ల పాటు ప్రత్యేక అధికారి సం.. మొత్తం ఓటర్లు పాలనలోనే ఉంది. 2009 దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే గ్రేటర్ హైదరాబాద్లో విలీనం చేశారు. అప్పటి వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అతి పెద్ద నియోజకవర్గం ఖైరతాబాద్ ఉండేది. దేశంలో నియోజక వర్గాల పునర్విభజనలో భాగంగా ఖైరతాబాద్ నుంచి శేర్లింగంపల్లి నియోజకవర్గంగా విభజించారు. శేరి లింగంపల్లి మండలంతో పాటు కూకట్పల్లి మండల పరిధిలోని హైదర్ నగర్, వివేకానందనగర్, అల్విన్ కాలనీలను కలిపి శేరిలింగంపల్లి నియోజక వర్గంగా ఏర్పాటు చేశారు.లిరాష్ట్రంలోనే అత్యధిక ఓటర్లు కలిగిన నియోజకవర్గంగా శేర్లింగంపల్లి నెంబర్ -1 స్థానంలో నిలిచింది భారీ సంఖ్యలో నూతన ఓటర్లు నమోదు చేసుకున్నట్లుగా తెలిపిన అధికారులు, నియోజక వర్గం మొత్తంలో 6,98,133 మంది ఓటర్లు ఉన్నట్లుగా వెల్లడించారు. శేరిలింగంపల్లి లో ఓటరు సంఖ్య సుమారు ఏడు లక్షల ఓట్లు రాష్ట్రంలోనే అతి పెద్ద నియోజకవర్గం ఎన్నికల సంఘం తాజాగా వెల్లడించిన జాబితాలో శేరిలింగంపల్లి నియో కవర్గం ఇతి పెద్దదిగా అవతరించింది. ఓటరు సంఖ్య -6,98,079 మహిళలు-3,27,636 పురుషులు-3,70,301 ఇతరులు-142 కొత్తగా వచ్చిన దరాస్తులు-14000 ఇతరులు-150 సమస్యలు.. ట్రాఫిక్ ,అండర్గ్రౌండ్ డ్రైనేజ్,చెరువుల కబ్జా,వర్షం పడ్డప్పుడు రైల్వే ట్రాక్ వద్ద నీరు,ధరణి నగర్ లో నురగ సమస్య,గోకుల్ ప్లాట్స్,అయ్యప్ప సోసయిటి లో ఇంటి నెంబర్ తదితర సమస్యలు ప్రభుత్వ ఖజానా కి గండి... ఇంటి పన్నులు తీసుకోవడం లేదు.. తొలి ఎమ్మెల్యే ఎం. భిక్షపతి యాదవ్ మున్సిపల్ గా ఖైరతాబాద్ నియోజకవర్గంలో అందర్భాగంగా ఉన్న శేరిలింగంపల్లికి 2008లో నియోజకవర్గం హోదా దక్కింది. లి వైఎస్సార్ ఆశీస్సులతో సాధారణ ఎన్నికలో తొలి ఎమ్మెల్యేగా మారబోయిన బిక్షపతి యాదవ్ గెలుపొందారు. 1,327 ఓట్ల స్వల్ప మెజారిటీతో టీడీపీ అభ్యర్థి మొవ్వా సత్యనారాయణపై గెలుపొందారు. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థుల వారీగా వచ్చిన ఓట్లు.

1.ఎం. భిక్షపతియాదవ్ (కాంగ్రెస్) 81.135

2. మొవ్వా సత్యనారాయణ(టీడీపీ) 58,808 ఓట్లు

# బీఆర్ఎస్‌కు వరుస ఎదురు దెబ్బలు

## - అసహనంలో కేసీఅర్

- వరుస ఎదురు దెబ్బలతో సతమతమవుచున్న బీఅర్ఎస్
- తిరుగులేదని ధీమ వ్యక్తం చేసిన పార్టీ ఆత్మస్థైర్యం కోల్పోతుందా.?
- ప్రవళిక ఆత్మహత్యపై స్పందించి కేటీఅర్ పరువు తీసుకున్నారా.?
- కారును పోలిన గుర్తులపై గులాభి పార్టీకి సుప్రీం మరో షాక్ ఇచ్చిందా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఅర్ సర్కార్‌కు వరుసగా ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. ఇన్నాళ్లు తమకు తిరుగులేదని భావిస్తున్న గులాబీ బాస్ కు వరుస ఎదురు దెబ్బలు తగులుతుండడంతో ఏం జరుగుతుందనే ఆందోళన చెందున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కేటీఆర్ ఓ టీవీ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రవళిక ఆత్మహత్యపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసి అడ్డంగా బుక్కయ్యారు. ప్రవళిక అసలు ఏ పరీక్షలు రాయలేదని, విపక్షాలు తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. ప్రవళిక ఏయే పరీక్షలు రాసిందో మరుసటి రోజు నెటిజన్లు ఆధారాలతో సహా సోషల్ మీడియాలో పోస్టు చేసి కేటీఆర్‌ను ఒక ఆట ఆడుకున్నారు. దీంతో తేరుకున్న కేటీఆర్ ఇప్పుడు దిద్దుబాటు చర్యలు చేపట్టారు. ప్రవళిక కుటుంబాన్ని ప్రగతిభవన్‌కు పిలిపించి తన కూతురు ఆత్మహత్యకు ప్రేమే కారణమని ప్రకటన చేయించారు.

### లొంగిపోయిన నిందితుడు..

ఈ క్రమంలో కేసీఆర్ సర్కార్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. ప్రవళిక కేసులో నిందుతుడు అని పోలీసులు, కేటీఆర్ చెప్పిన శివరామ్ రాథోడ్ తాజాగా కోర్టులో లొంగిపోయాడు. శివరామ్ కారణంగానే ప్రవళిక ఆత్మహత్య చేసుకుందని పోలీసులు కేసు కూడా పెట్టారు. అయితే విపక్షాలు మాత్రం ప్రవళిక ఆత్మహత్యకు ఉద్యోగ పరీక్షలు వాయిదా, జాబ్ రాకపోవడమే కారణమని ఆరోపించారు. కానీ కేటీఆర్ మాత్రం శివరామే నిందితుడు అంటున్నారు.

అయితే ఇక్కడ ప్రవళిక రాసిన సూసైడ్ నోట్‌లో ఎక్కడా శివరామ్ పేరు ప్రస్తావించలేదు. ఈ క్రమంలో శివరాం శుక్రవారం నాంపల్లి కోర్టులో లొంగిపోయి ట్విస్ట్ ఇచ్చారు. పోలీసులు అరెస్ట్ చేయాల్సిన శివరామ్ తనంతట తానే లొంగిపోవడం, విచారణకు సహకరిస్తానని చెప్పడంతో బీఆర్ఎస్‌కు పెద్ద షాక్ తగిలింది. దీంతో కేసీఆర్, కేటీఆర్ మాటను పోలీసులు వినడం లేదని స్పష్టంగా తెలుస్తుంది.

### సుప్రీంలో గుర్తుల పిటిషన్ డిస్మిస్..

ఇక మరో ఎదురుదెబ్బ. ఎన్నికల సంఘం కేటాయిస్తున్న కారును పోలిన గుర్తులపై బీఆర్ఎస్ ఇటీవల సుప్రీం కోర్టును ఆశ్రయించింది.

ఔ

అంతకు ముందు ఢిల్లీ హైకోర్టుకు వెళ్ళగా, తర్వాత పిటిషన్ ఉప సంహరించుకుని సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై శు క్రవారం విచారణ జరిపిన దేశ అత్యున్నత న్యాయస్థానం బీఆర్ఎస్ పిటీషన్‌ను కొట్టేసింది. ఎన్నికల్లో ఏ గుర్తుకు ఓటు వేయాలో ఓటర్లకు తెలుసని వ్యాఖ్యానించింది.దీంతో మరోసారి బీఆర్ఎస్ పరువు తీసుకుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల్లో బీఆర్ఎస్ కారు గుర్తును పోలిన రోడ్ రోలర్, చపాతీ రోలర్ లాంటి గుర్తులతో గులాభి పార్టీకి మరోసారి ఇబ్బందులు తప్పవు. దీంతో వరుస ఎదురు దెబ్బలతో బీఆర్ఎస్ పార్టీ ఉక్కిరిబిక్కిరి అవ్వుతోంది. కీలక సమయంలో ఇలాంటి పరిణామాలపై గులాబీ బాస్ అసహనం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. మరి ముందు ముందు ఇంకా ఎలాంటి షాక్‌లు తగులుతాయో, వాటిని కేసీఆర్ ఎలా అధిగమిస్తారో వేచిచూడాలి



## అవనిగడ్డలో కొనసాగుతున్న ఉద్రిక్తత




**అవనిగడ్డ** కృష్ణాజిల్లా అవనిగడ్డలో ఉద్రిక్తత శనివారం కుడా కొనసాగింది. శుక్రవారం నాడు అందోళన జనసేన కార్యకర్తలపై వైసీపీ నేతల దాడి నేపథ్యంలో అవనిగడ్డ బంద్ కు టీడీపీ, జనసేన పార్టీలు పిలుపునిచ్చాయి.

వందల సంఖ్యలో పోలీసులు మోహరించారు. భాష్పవాయువు గోళాలు ప్రయోగించే వజ్ర వాహనంతో అవనిగడ్డ వీధుల్లో కవాతు నిర్వహించారు. బంద్ కు అనుమతి లేదని వ్యాపారులు షాపులు తెరవాలని పోలీసులు విజ్ఞప్తి చేసారు. అవనిగడ్డలో టీడీపీ జనసేన ముఖ్య నేతలను ఇళ్ళ నుంచి బయటకు రానీయకుండా అడ్డుకున్నారు. జనసేన కార్యకర్తలపై దాడి జరిగిన నేపథ్యంలో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ ఇంటివద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు.

## నిర్విరామంగా కొనసాగిన ఐటీ తనిఖీలు




**కడప** ప్రొద్దుటూరు పట్టణం బంగారు అంగళ్ల వీధిలో రెండవ రోజు శుక్వారారం ఆర్ధరాత్రి రాత్రి 12:30 గంటలకు కూడా ఐటీ తనిఖీలు కొనసాగాయి. గురువారం మధ్యాహ్నం 3 గంటలకు దుకాణాల్లో తనిఖీలు మొదలుపెట్టిన సెంట్రల్ ఇన్కమ్ టాక్స్ అధికారులు, నిర్విరామంగా తనిఖీలు చేసారు. శనివారం కుడా తనిఖీలు జరిగాయి. ఇప్పటివరకు ఎలాంటి సమాచారం మీడియాకు సెంట్రల్ ఇన్కమ్ టాక్స్ అధికారులు వెల్లడించాలేదు. ప్రొద్దుటూరులోని బుశెట్టి జువెలర్స్ , శ్రీ గురు రాఘవేంద్ర జువెలర్స్ , తల్లం జువెలర్స్ , బుసెట్టి రాజశేఖర్ ఇల్లు , డైమండ్ షాప్ దుకాణాల్లో దాదాపు 40 మంది అధికారులు తనిఖీలు చేసారు.

## ఇప్పటివరకు రూ.286 కోట్లు సీజ్



**హైదరాబాద్** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల అధికారులు, పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అక్టోబర్ 9 నుంచి శుక్రవారం రాత్రి వరకు చేపట్టిన తనిఖీల్లో పట్టుబడిన నగదు, బంగారం, మద్యం, డ్రగ్స్, ఇతర కానుకల మొత్తం విలువ రూ. 286.74 కోట్లు దాటినట్లు అధికారులు తెలిపారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు

**హైదరాబాద్** అభివృద్ధి కి ఆకర్షితులై బీఆర్ఎస్ లోకి వలసలు కొనసాగుతున్నాయని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం నాడు మంత్రి సమక్షంలో సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ డివిజన్ లకు చెందిన 100 మంది యువత బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం లో అత్యధిక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు.

## హైదరాబాద్లో మరోసారి ఐటీ సోదాలు

**హైదరాబాద్** ఏఎంఆర్ గ్రూప్ సంస్థల్లో ఐటీ తనిఖీలు కోనసాగుతున్నాయి. ఏఎంఆర్ గ్రూప్ సంస్థల చైర్మన్ మహేష్రెడ్డిని ఐటీ అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. 12 చోట్ల ఐటీ, ఈసీ బృందాలు సోదాలు చేస్తున్నాయి. రూ.3.50 కోట్ల నగదును బంజారాహిల్స్ లో టాస్క్ఫోర్స్ పట్టుకున్న విషయం తెలిసిందే. పక్క రాష్ట్రాల నుంచి రూ.3.50 కోట్లు తీసుకొస్తుండగా పట్టుకున్నారు. డబ్బు మొత్తాన్ని ఐటీకి టాస్క్ఫోర్స్ అధికారులు అప్పగించారు, టాస్క్ఫోర్స్ ఇచ్చిన సమాచారంతో ఏఎంఆర్ లో సోదాలు జరుగుతున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి డబ్బులు తెచ్చి పార్టీకి ఇస్తున్నట్లు అనుమానం. ఏ పార్టీ కోసం డబ్బులు తెస్తున్నారనే దానిపై ఆరా తీస్తున్నారు. ఐటీ, ఎలక్షన్ స్పెషల్ సెల్ సంయుక్తంగా సోదాలు జరుపుతున్నాయి

## పోలీసు అమరవీరుల త్యాగాలు అజరామరం

**హైదరాబాద్** పోలీసు అమరవీరుల దినోత్సవ సందర్భంగా రాచకొండ సిపి డి ఎస్ చౌహాన్ అక్టోబరు 21న అంబర్పేట సిఎఆర్ హెడ్క్వార్టర్స్లో పోలీసు అమరవీరుల స్మారక స్థూపానికి మరియు, పోలీసు అమరవీరుల చిత్రపటాలకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా వేలాది మంది పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారని, 21 అక్టోబర్, 1959 లడఖ్లోని హాట్ స్ప్రింగ్స్ వద్ద చైనా సేనల ఆకస్మిక దాడిలో ప్రాణాలు అర్పించిన పది మంది సీఆర్పీఎఫ్ జవాన్ల స్మారకార్థం దేశవ్యాప్తంగా పోలీసు సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం సంస్మరణ దినోత్సవాన్ని పోలీసు పతాక దినోత్సవంగా పాటిస్తున్నామని సీపీ గుర్తు చేశారు. దేశాన్ని శాంతియుతంగా ఉంచేందుకు వేలాది మంది పోలీసులు తమ జీవితాలను అంకితం చేశారని, ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీ వరకు దేశంలో 264 మంది పోలీసులు విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేశారని, రాచకొండ కమిషనరేట్లో 16 మంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. రాచకొండ పోలీసుల సంక్షేమం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు, పోలీసు సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు ఉచిత కోవిడ్ వ్యాక్సినేషన్, కుటుంబ ఆరోగ్య పరీక్షల శిబిరాలు తదితర అనేక భద్రతా చర్యలు చేపట్టామని, రక్తదాన శిబిరాలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా గౌరవనీయులైన తెలంగాణ గవర్నర్చే రాచకొండ పోలీస్ కమిషనరేట్ హయ్యెస్ట్ బ్లడ్ డొనేషన్స్ అవార్డు-2022 సాధించిందని గుర్తు చేశారు. పోలీస్ డిపార్ట్మెంట్కు మద్దతు ఇస్తున్నందుకు మరియు ట్రాఫిక్, ఇంటెలిజెన్స్, ట్రైనింగ్, ఆక్టోపస్ వంటి ప్రత్యేక విభాగాలలో పనిచేస్తున్న పోలీసులకు ప్రత్యేక అలవెన్సు అందిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వానికి సీపీ కృతజ్ఞతలు తెలిపారు. 2023 అక్టోబరు 21 నుంచి 31 వరకు రాచకొండ కమిషనరేట్ వ్యాప్తంగా పోలీసు పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరాలు, వ్యాసరచన పోటీలు, ఆన్లైన్ ఓపెన్ హౌస్, ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలు తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో

# కమలం-గులాబీ కలిసే ప్రయాణం.?

చేసినదని అనేకానేక విమర్శలు కురిపింపించాడు. కానీ, ఇప్పుడు తెలంగాణ ఎన్నికల పర్వం మంచుకువచ్చేసిన తర్వాత కేసీఆర్ గళంలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ప్రతిరోజూ రెండు బహిరంగసభలతో తెలంగాణ వ్యాప్తంగా సుడిగాలి పర్యటన నిర్వహించడానికి పూనుకున్న కేసీఆర్ ప్రతిసభలోనూ గరిష్టంగా కాంగ్రెసు మీదనే తన విమర్శనాస్త్రాలు ఎక్కుపెడుతుండం గమనార్హం. కేవలం కేసీఆర్ మాత్రమే కాదు బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి అవుతాడని భావిస్తున్న కేటీఆర్ కూడా కేవలం కాంగ్రెసు మీదనే విరుచుకుపడుతున్నారు.

### భయపెడుతున్న కాంగ్రెస్..

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ కాంగ్రెస్ పార్టీ అధికార బీఆర్ఎస్‌ను భయపెడుతోంది. కాంగ్రెస్ గెలిచే అవకాశాలు మెరుగుపడుతుండడం, సర్వేలన్నీ కాంగ్రెస్‌కు ఎడ్జ్ ఇస్తుండడంతో తండ్రీ కొడుకులు సహా గులాబీ దళంలోని ముఖ్యమైన నాయకులు అందరూ కూడా కేవలం కాంగ్రెస్ మీదనే తమ విమర్శలు గుప్పిస్తున్నారు. కాంగ్రెస్ వస్తే రాష్ట్రానికి చేటు జరుగుతుందని, కాంగ్రెసు పాలన వల్లనే అరవయ్యేళ్లపాటు తెలంగాణ గోసపడ్డదని, వారు మళ్లీ అధికారంలోకి వస్తే రైతులకు విద్యుత్తు సరఫరా కూడా ఉండదని రకరకాల మాటలతో ఆ పార్టీని బూచిగా చూపించి ప్రజలను భయపెట్టడానికి ప్రయత్నిస్తున్నారు.

### బీజేపీని అడగాల్సిన ప్రశ్నలు రాహుల్‌కు సంధిస్తూ

తమాషా ఏంటంటే బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ తదితర సంగతులు ప్రస్తావిస్తూ బీజేపీ తెలంగాణకు ద్రోహం చేస్తున్నదని ఇన్నాళ్లుగా అంటూ వచ్చిన గులాబీ నాయకులు ఇప్పుడు అవే అంశాలకు కొత్త రంగు పులుముతూ ఈ అంశాలపై ఇన్నాళ్లుగా రాహుల్ గాంధీ ఎందుకు పోరాడలేదు అని విమర్శలను కాంగ్రెస్ మీదికి మళ్లిస్తున్నారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ముందు పొరుగున ఉన్న కర్ణాటకలో అమలుచేసిన తర్వాత ఇక్కడ మాట్లాడాలని ప్రశ్నించడం బీఆర్ఎస్‌కు ఎడ్వాంటేజీగా మారుతోంది.

### బీజేపీ టార్గెట్ కూడా కాంగ్రెస్సే

ఇక భారతీయ జనతాపార్టీ కూడా కాంగ్రెస్‌నే టార్గెట్ చేస్తోంది. అధికార బీఆర్ఎస్ జోలికి వెళ్లడం లేదు. పాలనా వైఫల్యాలను ఎండగట్టడం లేదు. కాంగ్రెసును దెబ్బకొట్టడమే తమ లక్ష్యం అన్నట్టుగా వారు వ్యవహరిస్తున్నారు. కాంగ్రెసు పార్టీ అభ్యర్థులను కూడా కేసీఆర్ నిర్ణయిస్తున్నారని బీజేపీ అంటోంది. కనీసం 30 మంది కాంగ్రెస్ అభ్యర్థులకు బీఆర్ఎస్ ఎన్నికల ఖర్చులకు ఫండింగ్ చేస్తోందని ఆరోపిస్తోంది. గెలిచిన తర్వాత వారందరూ కూడా భారాసలోనే చేరుతారంటూ ప్రచారం సాగిస్తోంది.

### ఆర్థిక మూలాలపై దెబ్బకొట్టేందుకు..

కాంగ్రెస్‌కు ఆర్థికసాయం అందకుండా బీఆర్ఎస్-బీజేపీ ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. కర్ణాటక నుంచి తెలంగాణకు పంపించేందుకు కాంగ్రెస్ డబ్బులు సిద్ధం చేసుకున్న సమాచారం అందుకున్న బీజేపీ ఐటీ దాడులు చేయిస్తోంది. ఇటీవల జరిగిన వరుస ఐటీ దాడులు ఇందులో భాగమే అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బీజేపీ దాడులు చేయిస్తే బీఆర్ఎస్ ప్రచారం చేయిస్తోంది.

### 'కుమ్మక్కు' ప్రచారం నిజమేనా?

ఈ పోకడలను గమనించినప్పుడు బీజేపీ - బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందంతో, కుమ్మక్కు రాజకీయాలు నడిపిస్తున్నాయనే ఆరోపణలే నిజం అనే భావన పలువురిలో కలుగుతోంది. ఇప్పుడు కాంగ్రెసును దెబ్బకొట్టడానికే ఈ రెండు పార్టీలు తెరవెనుక చేతులు కలిపాయనే అభిప్రాయం ఏర్పడుతోంది. కేసీఆర్ మూడోసారి అధికారంలోకి వస్తే పార్లమెంటు ఎన్నికలు వచ్చే సమయానికి బీజేపీ వ్యతిరేక ఓట్లను దేశంలోని ఇతర ప్రాంతాల్లో ఎంతో కొంత చీల్చడం ద్వారా బీజేపీ కోరుకునే ఎంపీ స్థానాల్లో బలహీనమైన అభ్యర్థులను మోహరించి, తూతూమంత్రంగా ప్రచారం చేయడం ద్వారా బీఆర్ఎస్ సహకరిస్తుందని తెలుస్తోంది. తెలంగాణ రాజకీయాలు ముందు ముందు ఇంకా ఎన్నెన్ని రసవత్తరమైన మలుపులు తిరుగుతాయో వేచిచూడాలి.

# రెండో జాబితాకు రెండు, మూడు రోజులు

ఇంకా పూర్తి కాలేదని కాంగ్రెస్ నేతలు తెలిపారు. వివాదం లేని సీట్లపై కాంగ్రెస్ నాయకులు చర్చించనున్నారు. ఎన్నికల కమిటీ ఆమోదం తర్వాత రెండో జాబితా విడుదల ఉంటుందని నేతలు చెబుతున్నారు.

### టిక్కెట్ ఆఫర్ తో కాంగ్రెస్‌తో చేరిన వారికి చాన్స్

కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరేవారికి తుది జాబితాలో చోటు కల్పించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. రాహుల్ గాంధీ నేతృత్వంలో బండి రమేష్, ఎమ్మెల్యే రేఖానాయక్, నారాయణ్‌రావు పటేల్ , మాజీ ఎమ్మెల్యే ప్రతాప్రెడ్డి తదితరులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. పలు నియోజకవర్గాలకు బలమైన నాయకులు పార్టీకి దొరికినట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ సమావేశంతో ఒకట్రెండు రోజుల్లో కాంగ్రెస్ రెండో జాబితా విడుదల కానుందని చెబుతున్నారు.

### పలు నియోజకవర్గాల్లో అభ్యర్థులపై ఏకాభిప్రాయం

కామారెడ్డి-షబ్బీర్ అలీ, భువనగిరి- కుంభం అనిల్‌కుమార్ రెడ్డి, వరంగల్ తూర్పు- కొండా సురేఖ, జనగాం- కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, పాలేరు- పొంగులేటి శ్రీనివాస్రెడ్డి, ఖమ్మం- తుమ్మల నాగేశ్వరరావు, ఇల్లందు- కోరం కనకయ్య, జడ్చర్ల- అనిరుధ్ రెడ్డి, మహబూబ్నగర్- యెన్నం శ్రీనివాస్రెడ్డి, వనపర్తి- చిన్నారెడ్డి, నారాయణపేట- ఎర్రశేఖర్, మహేశ్వరం- పారిజాత నర్సింహారెడ్డి, చార్మినార్- అలీ మస్కతీ, కంటోన్మెంట్- పిడమర్తి రవి పేర్లు ఉన్నట్లుగా చెబుతున్నారు. శేరిలింగంపల్లి నుంచి జగదీశ్వర్ గౌడ్, కూకట్ పల్లి నుంచి బండి రమేష్ పేర్లను కూడా ఖరారు చేసే అవకాశం ఉంది. కంటోన్మెంట్ కు గద్దర్ కుమార్తె కూడా పోటీ పడుతున్నారు.

### పోటీ ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలపై చర్చలు

కొన్ని నియోజకవర్గాల్లో పార్టీ నేతల నుంచిపోటీ ఎక్కువగా ఉంది. దేవరకద్ర నుంచి మధుసూదన్ రెడ్డి, కాటం ప్రదీప్ గౌడ్. మక్తల్ నుంచి శ్రీహరిముదిరాజ్, కొత్త సిద్ధార్థరెడ్డి. దేవరకొండ నుంచి వద్యారమేష్ నాయక్, బాలునాయక్‌లు. సూర్యాపేట నుంచి పటేల్ రమేష్ రెడ్డి, దామోదర్ రెడ్డి మునుగోడు నుంచి చలమల కృష్ణారెడ్డి, పాల్వాయి స్రవంతి. తుంగతుర్తి నుంచి అద్దంకి దయాకర్, ప్రీతంలు టికెట్లు ఆశిస్తున్నారు. ఇతర పార్టీల నుంచి కూడా కొంత మంది ప్రతిపాదనలు పంపుతున్నారు. పటాన్ చెరు నుంచి కాట శ్రీనివాస్ గౌడ్ ఉండగా బీఆర్ఎస్‌లో టిక్కెట్ దక్కని ముదిరాజ్ నేత నీలం మధులు టికెట్ ఇస్తే పార్టీలో చేరుతామంటున్నారు. ఇంకా ప్రకటించాల్సిన 64 నియోజకవర్గాల్లో కనీసం యాభై సీట్లలో రెండు రోజుల్లో అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉన్నట్లుగా అంచనా వేస్తున్నారు.

# దేశ వ్యాప్తంగా మోదీ డ్రైవ్

కార్యక్రమానికి కేంద్రంలోని మోదీ సర్కార్ శ్రీకారం చుట్టనుంది. ఈ దీపావళి పండగ తర్వాత ఈ కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు బీజేపీ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర పేరుతో ఈ మెగా డ్రైవ్‌ను దేశవ్యాప్తంగా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పంగా పెట్టుకుంది. దేశంలోని 2.7 లక్షల గ్రామ పంచాయతీల్లో ఈ వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను చేపట్టనున్నారు. ఈ మెగా డ్రైవ్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు ఎవరు అర్హులు అనేది గుర్తించి వారికి ఆ పథకాల్లో ఉన్న ప్రయోజనాలను అందించడమే ఈ వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ప్రధాన ఉద్దేశం. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో పూర్తిగా అందేలా చూసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 6 నెలల లక్ష్యాన్ని నిర్దేశించినట్లు కేంద్ర ప్రభుత్వ అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. అయితే ఈ వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర దీపావళి పండుగ తర్వాత ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపాయి. ఇటీవల ఉన్నతాధికారులతో ప్రధాని నరేంద్ర మోదీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. వచ్చే 6 నెలల్లో ఆ పథకాలన్నీ గ్రామ స్థాయికి చేరుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఆ తర్వాత జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో కూడా ఇదే అంశాన్ని ప్రధాని మోదీ ప్రస్తావించినట్లు తెలుస్తోంది. మరింత కష్టపడి పని చేసి సంక్షేమ పథకాల ప్రయోజనాలు ఇప్పటివరకు అదని లబ్ధిదారులకు వేగంగా చేరేలా చూడాలని కేంద్ర మంత్రులకు ప్రధాని సూచించినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కోసం ప్రత్యేకంగా రథాలను కూడా ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, ఫసల్ బీమా యోజన, పోషణ్ అభియాన్, ఉజ్వల్ యోజన, ఆయుష్మాన్ భారత్, పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన వంటి పథకాలకు సంబంధించి అర్హులుగా ఉండి ఇప్పటివరకు నమోదు చేసుకోని వాటి ద్వారా లబ్ధి పొందని వారికి ఆ పథకాలు అందేలా చర్యలు తీసుకోనున్నారు. దీపావళి తర్వాతి నుంచి ప్రారంభం కానున్న ఈ వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర 6 నెలలు కొనసాగనుంది. దీంతో వచ్చే ఏడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి మరోసారి అధికారాన్ని కట్టబెడుతుందని మోదీ సర్కార్ భావిస్తోంది.

# ఎన్నికల వేళ బీజేపీ కీలక నిర్ణయం

నిలిచింది. కాంగ్రెస్ రెండో జాబితా ప్రకటనకు సిద్ధం అవుతోంది. బీజేపీ 50 మందికి పైగా అభ్యర్థులతో తొలి జాబితా ప్రకటించనుంది. ఇదే సమయంలో పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. అధికారంలోకి వస్తే బీసీకి సీఎం పదవి పైన ప్రకటన చేయనుంది. ఇదే సమయంలో బండి సంజయ్ పాత్ర కీలకంగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

### మారుతున్న రాజకీయం

తెలంగాణ ఎన్నికల్లో త్రిముఖ పోరు కొనసాగుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యూహాలను గమనిస్తున్న బీజేపీ కొత్త ఎత్తులతో ఎన్నికల బరిలోకి దిగుతోంది. ప్రస్తుతం అభ్యర్థుల ఎంపికపై ఢిల్లీలో బీజేపీ కసరత్తు చేస్తోంది. మోదీ, అమిత్‌షా, నడ్డా ఆధ్వర్యంలో అర్ధరాత్రి వరకు జరిగిన ఈ సమావేశంలో పార్టీ కీలక నిర్ణయాలు తీసుకుంది. రాజాసింగ్‌పై సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని నిర్ణయించడమే కాకుండా.. తొలి జాబితాలోనే గోషామహల్ బరిలో రాజాసింగ్ టికెట్ ప్రకటించబోతోంది. బీసీలు, మహిళలకు మిగిలిన పార్టీల కంటే ఎక్కువ సీట్లు ఇచ్చే యోచనలో ఉంది. తెలంగాణలో సామాజిక సమీకరణాలను తమకు అనుకూలంగా మలచుకోవాలని భావిస్తోంది. అందులో భాగంగా బీసీలకు అధిక సీట్లు ఇవ్వాలని నిర్ణయించింది.

### బీసీ కార్డుతో బీజేపీ

మొత్తం 119 స్థానాల్లో 12 ఎస్టీ, 19 ఎస్సీ రిజర్వుడ్ స్థానాలు మినహాయిస్తే 88 జనరల్ స్థానాలు ఉంటాయి. ఇందులో 40 సీట్లను బీసీలకు ఇచ్చే అంశం పైన కసరత్తు సాగుతోంది. జనసేనతో ఎన్నికల సర్దుబాట్ల పైన ఇప్పటికే చర్చలు జరగటంతో ఆ పార్టీకి ఎన్ని సీట్లు ఇవ్వాలనే చర్చ సాగుతోంది. బీసీలకు ఎక్కువ సీట్లు ఇవ్వటంతో పాటుగా అధికారంలోకి వస్తే బీసీ నేతను సీఎం చేస్తామనే నినాదంతో ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. బీసీ కార్డు తెలంగాణలో తప్పక మేలు చేస్తుందని అంచనా వేస్తున్నారు. బీసీ నినాదం తమకు తిరుగులేని అస్త్రంగా మారుతుందని లెక్కలేసుకుంటోంది. తొలి విడతగా విడుదల చేసే లిస్టులో ముగ్గురు ఎంపీలు ఉన్నారని సమాచారం. గజ్వేల్, హుజూరాబాద్ నుంచి ఈటల పోటీ చేయనున్నారు. మునుగోడు నుంచి తిరిగి రాజగోపాల్ రెడ్డి పోటీ ఖాయంగా కనిపిస్తోంది. గ్రేటర్ పరిధిలో జనసేనకు సీట్లు ఇవ్వాలనే చర్చ సాగుతోంది.

### బండికి ప్రాధాన్యత దిశగా

ఇక, బీసీ కార్డును ఈ ఎన్నికల్లో బలంగా ప్రయోగించాలని భావిస్తున్న బీజేపీ..ఈ సమయంలోనే మరోసారి బండి సంజయ్ కు కీలక పాత్ర ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లో బండి సంజయ్ కరీంనగర్ ఎమ్మెల్యేగా బరిలో నిలవటం దాదాపు ఖాయం అయింది. అయితే, బండిని ఎన్నికల ప్రచార బాధ్యతలు అప్పగించాలని పార్టీ సీనియర్లు సూచిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ అధ్యక్షుడిగా వ్యవహరించిన సమయంలో బండి దూకుడు కారణంగానే పార్టీకి ఇమేజ్ పెరిగిందనే వాదన ఇప్పుడు పార్టీ నేతలు గుర్తు చేస్తున్నారు. ఎన్నికల్లో చివర్లో అయినా బండి లాంటి నేతలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచిస్తున్నారు. దీంతో, ఇప్పుడు బండి సంజయ్ ను ఎన్నికల బరిలోకి దించుతూ బీసీ కార్డు ప్రయోగం బండికి ప్రాధాన్యత..పరోక్ష సంకేతాల ద్వారా బీఆర్ఎస్, కాంగ్రెస్ ను ఢీ కొట్టాలని బీజేపీ వ్యూహంగా కనిపిస్తోంది.

## ఏపీ హైకోర్టు న్యాయమూర్తులుగా
# నలుగురి ప్రమాణ స్వీకారం

- ప్రమాణం చేయించిన గవర్నర్ అబ్దుల్ నజీర్
- హాజరైన సీఎం వైఎస్ జగన్, హైకోర్టు సీజే
- 30కు చేరిన న్యాయమూర్తుల సంఖ్య

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నలుగురు అదనపు న్యాయమూర్తులు ప్రమాణ స్వీకారం చేశారు. హరినాథ్ నూనెపల్లి, కిరణ్మయి మండవ, సుమతి జగడం, న్యాపతి విజయ్‌లతో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేయించారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఏపీ హైకోర్టు సీజే, న్యాయమూర్తులు, సీఎం జగన్, కొత్త న్యాయమూర్తుల కుటుంబసభ్యులు, తదితరులు హాజరయ్యారు. న్యాయవాదుల కోటా నుంచి ఈ నలుగురిని న్యాయమూర్తులుగా నియమించాలని ఇటీవల సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫారసులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేసిన సంగతి తెలిసిందే. కేంద్ర న్యాయశాఖ వీరి నియామకానికి ఈనెల 18న ఉత్తర్వులిచ్చింది. ఏపీ హైకోర్టులో మొత్తం 37 మంది న్యాయమూర్తుల పోస్టులకుగానూ ప్రస్తుతం 27 మంది పనిచేస్తున్నారు. వీరిలో ఇద్దరు ఇతర రాష్ట్రాలకు బదిలీ కాగా, కర్ణాటక నుంచి జస్టిస్ నరేందర్ బదిలీపై ఏపీ హైకోర్టుకు వస్తున్నారు. కొత్తగా నియమితులైన నలుగురితో ఏపీ హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 30కి చేరనుంది. మరోవైపు ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భేటీ అయ్యారు. రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను సీఎం జగన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవంబర్ 1న జరగనున్న వైఎస్సార్ లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డుల ప్రధానోత్సవానికి గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను ఆహ్వానించినట్టు తెలుస్తోంది. ఈ భేటీ అనంతరం ఏపీ హైకోర్టు నూతన జడ్జీల ప్రమాణస్వీకారానికి సీఎం వైఎస్ జగన్ హాజరయ్యారు.

# లోకేశ్ కన్నీరు, భువనేశ్వరి యాత్ర ఖరారు

పెడ్డారు. ఏ తప్పు చేయకున్నా చంద్రబాబును జైల్లో పెట్టారన్నారు. టీడీపీ-జనసేన కలిస్తే 160 స్థానాలు ఖాయమని లోకేష్ ధీమా వ్యక్తం చేశారు. తన తల్లిపై కేసు పెడతామని సీఐడీ బెదిరించిందంటూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ కీలక వ్యాఖ్యలు చేశారు. తన తల్లి, తన భార్య కలిసి చంద్రబాబును చంపేందుకు కుట్రలు పన్నారంటూ మంత్రులు విమర్శిస్తారా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీకి సంక్షోభాలు కొత్తేం కాదన్నారు. చంద్రబాబును జైల్లో ఉంటే టీడీపీ భయపడుతోందని జగన్ అనుకున్నారని చెప్పుకొచ్చారు.

### 25 నుంచి భువనేశ్వరి యాత్ర

తన తల్లిపై ఐటీ రిటర్న్ చూపి తన తల్లి పైనా కేసు పెడతానని బెదిరించారని పేర్కొన్నారు. తన తల్లి ఏనాడైనా బయటకొచ్చారా అని ప్రశ్నించారు. సేవా కార్యక్రమాలు తప్ప రాజకీయాలు తన తల్లికి తెలియదన్నారు. గవర్నర్‌ను కలవడానికి కూడా తన తల్లి వెళ్లలేదన్నారు. టీడీపీ - జనసేన మధ్య విభేదాలు వచ్చేలా పేటీఎం బ్యాచ్ కృషి చేస్తోందని ఆరోపించారు. చంద్రబాబు, పవన్ విషయంలో వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారన్నారు. వ్యక్తిగత విమర్శలు వద్దని చంద్రబాబు తమకు చెప్పారన్నారు. ఈ నెల 24న నారా భువనేశ్వరి తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు. అదే రోజు నారావారి పల్లెలో పార్టీ సమావేశంలో పాల్గొంటారు. 25న చంద్రగిరి నుంచి భువనేశ్వరి నిజం గెలవాలి పేరుతో యాత్ర ప్రారంభించనున్నారు. చంద్రబాబు అరెస్ట్ వార్త విని ఆవేదనతో మరిణించిన కుటుంబాలను పరామర్శించనున్నారు.

### నవంబర్ 1 నుంచి లోకేష్ పర్యటన

వ్యవస్థలను మేనేజ్ చేసి టీడీపీని ఇబ్బంది పెడుతున్నారని లోకేష్ వ్యాఖ్యానించారు. చంద్రబాబు అరెస్ట్ తో ఆగిన బాబు షూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమం నవంబర్ 1 నుండి ప్రారంభిస్తున్నట్లు లోకేష్ ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా సూపర్ సిక్స్ హామీలు ప్రజల్లోకి తీసుకెళ్తామని చెప్పారు. ఎన్నికలకు ఇంకా కేవలం 5 నెలలే సమయం ఉందని... ఇంటింటికీ వెళదాం, ప్రజల్ని చైతన్యం చేద్దామని లోకేష్ సూచించారు. త్వరలో తన యువగళం కూడా ప్రారంభం అవుతుందని సమావేశంలో చెప్పుకొచ్చారు. టిడిపి-జనసేన కలిసి 175 సీట్లకి 160 సీట్లు గెలుస్తామని లోకేష్ ధీమా వ్యక్తం చేసారు. ఓటర్ల జాబితా పైన ప్రతీ నియోజకవర్గంలోనూ నేతలు అప్రమత్తంగా ఉండాలని లోకేష్ చెప్పుకొచ్చారు.

# పోలీసు అమరవీరుల స్మృతి దినత్సవం



**ఏలూరు** ఏలూరు పోలీసు ప్రధాన కార్యలయం వద్ద గల పోలీసు పరేడ్ గ్రౌండ్ లో పోలీసు అమరవీరుల స్మృతి దినం- 2023 కార్యక్రమానికి అతిధులుగా ఏలూరు రేంజ్ ఏలూరు డిఐజి జి.వి.జి. అశోక్ కుమార్, జిల్లా కలక్టరు వే.ప్రసన్న వెంకటేష్, జిల్లా పరిషత్ ఛైర్మన్ గంట పద్మశ్రీ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ పూజ, వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ డివిజన్ డిఎఫ్ఓ శివశంకర్, తదితరులు హజరయ్యారు. పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. పోలీసు సిబ్బంది కవాతు నిర్వహించి అమర వీరులు కు స్మృతి పేరేడు ను నిర్వహించారు. నిస్వార్థమైన, అంకితభావంతో కూడిన సేవలందిస్తూ ప్రాణాలర్పించిన త్యాగధనులందరికీ నివాళులర్పించారు. ఈ సంవత్సరం దేశం మొత్తమిమీద 188 మంది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో -01, ప్రాణాలు కోలుపోయిన అమర వీరులులకు శ్రద్ధాంజలి ఘటించారు.

## పోలీసులు అదుపులో ముగ్గురు
# మావోయిస్టు మిలిటెంట్లు

**భద్రాద్రి కొత్తగూడెం** నిషేధిత మావోయిస్టు పార్టీ మిలిటెంట్లను భద్రాద్రి కొత్తగూడెం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చర్ల మండలంలోని వెంకటచేరువు గ్రామ అటవీప్రాంతంలో చర్ల పోలీసులు, స్పెషల్ పార్టీ సిబ్బందితో నిర్వహించిన వాహన తనిఖీలలో మావోయిస్ట్ మిలిటెంట్లు దొరికిపోయారు. చత్తీస్ ఘడ్ రాష్ట్రానికి చెందిన మడివి గంగ మూడ (25), మడివి అంద (35), కొవ్వసి మంగు (30) లు పోలీసులకు దొరికిపోయారు. వీరంతా మిలీషియా సభ్యులుగా ఉంటూ, నిషేధిత మావోయిస్ట్ పార్టీకి గత కొంత కాలంగా పని చేస్తూనట్లుపోలీసులు నిర్ధారించారు. మావోయిస్ట్ పార్టీ నిర్వహించే మీటింగులకి, సభలకి ఇతర గ్రామాల నుండి ప్రజలను రావడం, మావోయిస్ట్ పార్టీకి కావాల్సిన నిత్యావసర సరుకులు అందించడం లాంటివి చేస్తుంటారు. అందులో భాగంగా మావోయిస్ట్ పార్టీకి చెందిన ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర అగ్రనాయకులు, బెటాలియన్ కమాండర్ హిడ్మ, మరియు పామేడ్ ఏరియా కమిటీ సభ్యులు, అలాగే తెలంగాణ రాష్ట్ర సిపిఐ మావోయిస్ట్ పార్టీ అగ్రనాయకులు దామోదర్, ఆజాద్, మధు, అరుణ, లచ్చన్న, మంగతు,అర్జున్ మరియు ఇతర దళ సభ్యులు అందరూ కలిసి తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఎన్నికలను బహిష్కరించండి అని చెప్పే కరపత్రాలను చర్ల గ్రామ శివారులలో వేసి రావాలని అలాగే త్వరలో దీనికి సంబందించిన మీటింగ్ ఉంటుందని,దానికి సిద్దంగా ఉండాలని చెప్పే సమాచారం చెరవేయాలని ఈ ముగ్గురిని ఆదేశించి వీరికి 60 కరపత్రాలను ఇచ్చి పంపించారు. దాంతో ఈ ముగ్గురు చర్ల గ్రామానికి పరిసర గ్రామలలో అట్టి కరపత్రాలను వేయడానికి వస్తూ,వెంకట చెరువు గ్రామ శివారు వద్ద వాహన తనిఖీలు నిర్వహించే పోలీస్ వారికి తారసపడ్డారు. పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా పోలీసులు వెంబడించి పట్టుకోవడం జరిగినది. వీరి వద్దనుండి 60 కరపత్రాలను స్వాధీనం చేసుకోవడం జరిగినదని ఏఎస్పీ భద్రాచలం పరితోష్ పంకజ్ వెల్లడించారు.అంతేకాకుండా నిషేధిత మావోయిస్టు పార్టీకి ఎవరైనా సహకరించి సంఘవిద్రోహక చర్యలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు జరుగుతుందని ఆస్పిరంట్ హెచ్చరించారు. ఈ కార్యక్రమనీలో చర్ల సిఐ బి.రాజగోపాల్, ఎస్ఐలు టి.వి.ఆర్. సూరి, ఆర్. నర్సిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# పాలస్తీనాకు మద్దతుగా ర్యాలీ

**కడప** పాలస్తీనా ప్రజల పై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఖండిస్తూ కడప నగరంలో ముస్లిం మైనార్టీల అధ్వర్యంలో శాంతియుత భారీ ర్యాలీ నిర్వహించారు. నగరంలోని నభికోట నుంచి ర్యాలీ ప్రారంభమైంది. పాత బస్టాండ్, నాగరాజు పేట, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా సెవెన్ రోడ్స్ సర్కిల్ వరకు కొనసాగింది. శాంతియుత ర్యాలీలో భారతదేశ,పాలస్తీనా జాతీయ జెండాలు రెపరెపలాడాయి. భారత్ పాలస్తీనాకు మద్దతు ఇవ్వాలంటూ నినాదాలు చేసారు. ర్యాలీలో పెద్ద ఎత్తున ముస్లిం మత పెద్దలు, వామపక్షాలు, ముస్లిం మైనార్టీలు, మహిళలు పాల్గొన్నారు.

## పోలీసుల తనిఖీలలో
# పట్టుబడ్డ రూ. 3.50 కోట్లు

**హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల అధికారులు, పోలీసులు ఎక్కడికక్కడ విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం ఉదయం బంజారాహిల్స్‌లో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఏఎమ్మార్ గ్రూప్ సంస్థల చైర్మన్ మహేశ్ రెడ్డి కారులో రూ. 3.50 కోట్లు పట్టుబడ్డాయి. నగదుకు సంబంధించి ఎటువంటి రశీదు లేకపోవడంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పగించారు. ఆయన పక్క రాష్ట్రాల నుంచి డబ్బులు తీసుకొచ్చి రాజకీయ పార్టీలకు అందజేస్తున్నట్లు తేలింది. దాంతో ఆయనకు సంబంధించిన ఏఎమ్మార్ గ్రూప్ సంస్థల్లో కూడా తనిఖీలు చేపట్టారు. మహేష్ రెడ్డి ఏ పార్టీ కోసం డబ్బులు తెస్తున్నారనే దానిపై ఐటీ అధికారులు ఆరా తీస్తున్నారు.

## కెనడాకు మద్దతుగా నిలిచిన
# అమెరికా, బ్రిటన్ దేశాలు

**న్యూ ఢిల్లీ** సిక్కు వేర్పాటువాది, ఖలిస్థాన్ ఉగ్రవాది నిజ్జర్ హత్యతో భారత్- కెనడా మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు మరింత ముదిరిన వేళ.. అగ్రరాజ్యం అమెరికా, బ్రిటన్ దేశాలు కెనడాకు మద్దతుగా నిలిచాయి. భారత్‌లోని 41 మంది కెనడా దౌత్యవేత్తలకు, వారి కుటుంబాలకు ఉండే అంతర్జాతీయ దౌత్యపరమైన రక్షణలను ఉపసంహరిస్తామని భారత్ అల్టిమేటం జారీ చేసిన నేపథ్యంలో ఆ దౌత్య సిబ్బందిని ఉపసంహరించుకుంటున్నట్టు కెనడా శుక్రవారం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ పరిణామాలపై అమెరికా, బ్రిటన్ దేశాలు స్పందించాయి. ఈ విషయంలో కెనడాకు మద్దతుగా నిలిచాయి. ఈ మేరకు దౌత్యవేత్తల సంఖ్య తగ్గించాలంటూ కెనడాను ఒత్తిడి చేయొద్దని భారత ప్రభుత్వాన్ని కోరాయి. 'దౌత్యసిబ్బంది సంఖ్య తగ్గించుకోవాలన్న భారత్ డిమాండ్ మేరకు కెనడా దౌత్యవేత్తల తరలింపు మాకు ఆందోళన కలిగిస్తోంది' అని అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి మ్యాథ్యూ మిల్లర్ పేర్కొన్నారు. 'క్షేత్రస్థాయిలో విభేదాలను పరిష్కరించేందుకు దౌత్యవేత్తలు అవసరం. దౌత్య సిబ్బందిని తగ్గించాలని పట్టుబడవద్దని మేము భారత ప్రభుత్వాన్ని కోరుతున్నాం. అలాగే నిజ్జర్ హత్య విషయంలో కెనడా దర్యాప్తునకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. దౌత్య సంబంధాలపై 1961 వియన్నా ఒప్పందం ప్రకారం భారత్ తన బాధ్యతలను నిలబెట్టుకుంటుందని ఆశిస్తున్నాం' అని ఆయన పేర్కొన్నారు. 'కెనడా దౌత్యవేత్తలు దేశాన్ని విడిచిపెట్టి వెళ్లాలంటూ భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో మేం ఏకీభవించడం లేదు. కెనడా దౌత్యవేత్తల ఏకపక్ష తొలగింపు వియన్నా ఒప్పంద సూత్రాలకు అనుగుణం కాదు' అని బ్రిటన్ వెల్లడించింది. ఖలిస్థాన్ ఉగ్రవాది నిజ్జర్ హత్య వెనుక భారత్ ప్రమేయం ఉందంటూ ఇటీవలే కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ట్రూడో ఆరోపణలతో ఇరు దేశాల మధ్య దౌత్యసంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలోనే తమ దేశంలోని 41మంది దౌత్యవేత్తలను ఉపసంహరించుకోవాలని భారత్ ఆదేశించింది. ఈ మేరకు కెనడాకు భారత్ డెడ్‌లైన్ పెట్టింది. దీంతో కేంద్రం విధించిన డెడ్‌లైన్ ముగియడంతో భారత్‌లోని తమ దౌత్యవేత్తలను తరలించినట్లు కెనడా శుక్రవారం వెల్లడించింది. 41 మంది కెనడా దౌత్యవేత్తలు తమ కుటుంబంతో సహా భారత్‌ను వీడినట్లు తెలిపింది. ఆ తర్వాత కొద్దిసేపటికే భారత్‌లో పర్యటిస్తున్న తమ దేశ పౌరులకు కీలక హెచ్చరికలు చేసింది. భారత్‌లోని పలు నగరాల్లో ఉన్న కెనడా వాసులు అప్రమత్తంగా ఉండాలని అడ్వైజరీ జారీ చేసింది. ఇటీవలే చోటు చేసుకున్న పరిణామాలతో భారత మీడియా, సామాజిక మాధ్యమాల్లో కెనడాపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని అడ్వైజరీలో పేర్కొంది. ఈ క్రమంలోనే కెనడా పౌరులపై బెదిరింపులు, వేధింపులు జరగొచ్చని అనుమానం వ్యక్తం చేసింది. అందువల్ల దేశ రాజధాని ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతాలతోపాటు బెంగళూరు, చండీగఢ్, ముంబై నగరాల్లో ఉన్న కెనడియన్లు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించింది. రద్దీ ప్రదేశాల్లోకి వెళ్లినప్పుడు అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. ఎవరూ తమ వ్యక్తిగత వివరాలను ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించింది.

# రాహుల్ గాంధీ రోడ్ షో అట్టర్ ఫ్లాఫ్

**- ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**జగిత్యాల** జగిత్యాల కొత్త బస్టాండ్ వద్ద రాహుల్ గాంధీ నిర్వహించిన రోడ్ షో అట్టర్ ఫ్లాఫ్ గా నిలిచిందని,జనాలు రారని గ్రహించి ఇరుకైన ప్రాంతంలో ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. గ్రామాల నుండి పట్టుమని పది మంది కూడా రాలేదని,జగిత్యాల పట్టణం నుండి సైతం ప్రజలు హాజరవ్వలేదన్నారు. రాజకీయ కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదివి అభాసుపాలయ్యారని, మార్గమధ్యంలో నూక పల్లి వద్ద నిర్మించిన పేదోడి ఆత్మగౌరవ ప్రతీక అయిన రెండు పడకల గదులను చూడాల్సి ఉంటే బాగుండేదని అన్నారు...షుగర్ ఫ్యాక్టరీని2004 నుండి 2014 వరకు అధికారంలో ఉండి ఎందుకు తెరిపించలేదో చెప్తే బాగుండేదని,పసుపు బోర్డుకు సైతం నాడే మద్దతు ధర ఎందుకు ప్రకటించలేదని అయన ప్రశ్నించారు.

# ఆ ఓటరు వయస్సు 123 ఏళ్లు

**హన్మకొండ** ఎలక్షన్ కమిషన్ కొత్త ఓటరు ఐడీ కార్డులు పొందిన దంపతులు షాక్ అయ్యారు. వోటర్ కార్డులో వారు 1900లో జన్మించారని అంటే వారికి 123 ఏళ్ల వయస్సు 2రోజులు అని తెలిపే కొత్త ఓటర్ ఐడీలను పొందారు.

దంపతుల అసలు వయస్సు 44, 42 ఇద్దరూ హన్మకొండలో వుంటున్నారు. సమస్య పరిష్కరించాలని ఎమ్మార్వో ఆఫీస్ కి వెళ్తే , మీసేవ కేంద్రాలలో వీరి కార్డులను చూసి నవ్వుతున్నారని బాధితుడు కొటిలింగం వాపోయాడు.



# మరో డ్రీమ్ ప్రాజెక్ట్‌కి నయనతార సైన్

## – రెమ్యునరేషన్ ఎంతో తెలుసా?

లేడి సూపర్ స్టార్ నయనతార జోరు మామూలుగా లేదు. ఇటివలే షారుక్ ఖాన్ 'జవాన్'తో నేషనల్ వైడ్ బ్లాక్ బస్టర్ ని అందుకుంది. ఇప్పుడు మరో డ్రీమ్ ప్రాజెక్ట్ కి సైన్ చేస్తోంది. కమల్ హాసన్, మణిరత్నం కలయికలో ఓ సినిమా రాబోతుంది. ఈ సినిమాలో కథానాయికగా నయనతార ని ఎంచుకున్నారు మేకర్స్. ఇప్పటివరకూ దాదాపు అగ్ర కథానాయకులందరితో జోడి కట్టింది నయన్. కానీ కమల్ హాసన్ తో నటించే అవకాశం రాలేదు. కమల్ హాసన్ తో పని చేయడం తన డ్రీమ్ అని చాలా సందర్భాల్లో చెప్పింది. ఇప్పుడా డ్రీమ్ తీరబోతుంది.అయితే ఈ సినిమా కోసం నయనతార రేమ్యునిరేషన్ రికార్డ్ రేంజ్ లో వుంది. జవాన్ కోసం దాదాపు 10కోట్లు తీసుకుంది నయన్. ఇప్పుడు కమల్ హాసన్ సినిమాకి రేమ్యునిరేషన్ మరింత పెంచింది. 12 కోట్ల రూపాయిలు ఈ సినిమా కోసం రేమ్యునిరేషన్ గా అందుకోనుందని సమాచారం. ఈ రేంజ్ లో రేమ్యునిరేషన్ తీసుకుంటున్న తొలి సౌత్ హీరోయిన్ గా కూడా రికార్డ్ క్రియేట్ చేసింది నయన్. కమల్ హాసన్ మణిరత్నం కలసి గతంలో 'నాయకుడు' చిత్రంతో అలరించారు. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత మళ్ళీ కలసి చేస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు వున్నాయి.



# ఆకట్టుకుంటున్న మంగళవారం టీజర్

పాయల్ రాజ్‌పుత్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'మంగళవారం'.క్రైమ్, సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి 'ఆర్ఎక్స్ 100' ఫేం అజయ్ భూపతి దర్శకుడు. తెలుగు, తమిళ, మలయాళం. కన్నడ, హిందీ భాషల్లో నవంబర్ 17న ఈ సినిమా విడుదల కానుంది. 'మంగళవారం' సినిమా ట్రైలర్‌ను శనివారం మెగాస్టార్ చిరంజీవి విడుదల చేశారు. ట్రైలర్ చూస్తే గ్రామీణ నేపథ్యంలో వరుస హత్యల ఇతివృత్తంతో సాగే కథలాగా ఉంది. ప్రతి మంగళవారం ఆ గ్రామంలో జరిగే మరణాలకు కారణం ఏంటి? అన్నది సస్పెన్స్ గా చూపించారు. ఈ చిత్రం ట్రైలర్‌ను ఆవిష్కరించిన మెగాస్టార్ చిరంజీవి ట్విట్టర్ వేదికగా చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. "మంగళవారం' సినిమా నిర్మాతలు స్వాతి రెడ్డి గునుపాటి, సురేష్ వర్మ నాకు సన్నిహితులు. స్వాతిరెడ్డి ఎంతో డైనమిక్ అమ్మాయి. మా అమ్మాయి శ్రీజకి మంచి స్నేహితురాలు. నాకు యువత, అందులోనూ యంగ్ విమెన్ సినిమా ఇండస్ట్రీలో వివిధ శాఖల్లోకి ఎంటర్ అవుతుంటే చాలా ఎగ్జైటింగ్‌గా ఉంటుంది. వాళ్ల ఆలోచనలు కొత్తగా న్యూ ఎనర్జీతో ఉంటాయి. ఫిలిం మేకింగ్, మార్కెటింగ్‌లకి ఒక కొత్త డైరెక్షన్‌ని ఇవ్వగలరు. స్వాతిరెడ్డి లాంటి యంగ్‌స్టర్స్ ప్రొడక్షన్ హౌస్ స్టార్ట్ చేసి అజయ్ భూపతిలాంటి ఓ టాలెంటెడ్ డైరెక్టర్‌తో కలిసి తొలి ప్రయత్నంగా ఈ సినిమా చేయటం ఎంతో సంతోషం. విలేజ్ నేపథ్యంలో రస్టిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ సినిమా ట్రైలర్‌ను నా చేతులమీదుగా విడుదల చేయడం ఆనందంగా ఉంది. ఈ సినిమా సూపర్ డూపర్ సక్సెస్ సాధించాలని కోరుకుంటున్నాను' అని ట్వీట్‌లో పేర్కొన్నారు.

# మహాభారత కాన్సెప్ట్‌తో కశ్మీర్‌ఫైల్ దర్శకుడి కొత్త సినిమా

## – సినిమాపై భారీ అంచనాలు

ది కశ్మీర్ ఫైల్స్ సినిమాతో వివేక్ అగ్నిహోత్రి సృష్టించిన రికార్డులు అంతా ఇంతా కాదు. చిన్న సినిమాగా రిలీజైన ఈ మూవీ బాక్సాఫీస్ దగ్గర కళ్లు చెదిరే కలెక్షన్‌లు కొల్లగొట్టింది. గతేడాది ఫిబ్రవరి చివరి వారంలో రిలీజైన ఈ సినిమా ఏకంగా రూ.350 కోట్లు కొల్లగొట్టి హిందీ నాట సరికొత్త రికార్డులు నెలకొల్పింది. ప్రాపగాండ సినిమా అని, కశ్మీరీ పండిట్ల ఊచకోత గురించి ఒకవైపే చెప్పారని ఎన్ని కామెంట్లు వచ్చినా.. జనాలు మాత్రం ఎగబడి మరీ సినిమా చూశారు. దక్షిణాదిన పెద్దగా ఆడలేదు కానీ.. ఉత్తరాదిన మాత్రం దాదాపు నెల రోజుల పాటు చాలా చోట్ల హౌజ్‌ఫుల్ బోర్డులు పడ్డాయి. ఇక అలాంటి హిట్టు సినిమా తర్వాత ది వాక్సిన్ వార్ అనే సినిమాతో ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చాడు అగ్నిహోత్రి. ఈ సినిమా తొలివారమే టప్పా కట్టేసింది. నిజానికి ఈ సినిమాకు రివ్యూలు పాజిటీవ్ గానే వచ్చాయి. అయితే చేదు జ్ఞాపకాల్ని మిగిల్చిన కరోనా మహమ్మారి కాన్సెప్ట్‌తో సినిమా అనే సరికి ఎవ్వరిలో పెద్దగా ఇంట్రెస్ట్ లేదు. పాన్ ఇండియా లెవల్లో రిలీజైన ఈ సినిమా ఫైనల్ రన్‌లో పోస్టర్ ఖర్చులను కూడా వెనక్కి తీసుకురాలేకపోయింది. ఇక ఇదిలా ఉంటే తాజాగా ఈ దర్శకుడు తన కొత్త సినిమాను ప్రకటించాడు. ఇక ఈ సారి మహాభారతం వంటి ఎపిక్ స్టోరీని సినిమాగా తెరకెక్కించడానికి సిద్దమయ్యాడు. అత్యధికంగా అమ్ముడయన నోవెల్‌గా ప్రసిద్ధిగాంచిన పర్వను బేస్ చేసుకుని వివేక్ అగ్నిహోత్రి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు.మూడు భాగాలుగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు పల్లవి జోషి నిర్మాత. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలోనే పట్టాలెక్కనుంది. ఇక ఈ సినిమా అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్నట్లు టాక్. అంతేకాకుండా దాదాపుగా ది కాశ్మీర్ ఫైల్స్, ది వ్యాక్సిన్ వార్ సినిమాల్లోని నటీనటులనే ఈ ప్రాజెక్ట్‌లో తీసుకోబోతున్నారట. మహాభారతం వంటి ఎపిక్ డ్రామా సినిమాగా రూపొందుతుందంటే అందరిలోనూ తీవ్ర అంచనాలు నెలకొంటాయి. మరి ఆ అంచనాలను వివేక్ అగ్నిహోత్రి అందుకుంటాడా లేదా చూడాలి.



# మళ్లీ బేబి కాంబో రాబోతుందా..?

## – ఆకట్టుకుంటున్న పోస్టర్



ఈ ఇయర్ టాలీవుడ్ కల్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన సినిమా 'బేబి'. ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య హీరో హీరోయిన్లుగా నటించిన ఈ సినిమా.. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుని ఘన విజయం సాధించింది. ఇప్పుడీ బ్లాక్‌బస్టర్ కాంబో (ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య) మళ్లీ రిపీట్ కాబోతోంది. 'బేబి'తో 100 కోట్ల గ్రాసింగ్ ప్రొడక్షన్ హౌస్‌గా మారిన మాస్ మూవీ మేకర్స్ , 'కలర్ ఫొటో'తో నేషనల్ అవార్డ్ గెల్చుకున్న అమృతా ప్రొడక్షన్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించనున్నాయి. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటనను తెలియజేస్తూ మేకర్స్ ఓ పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో సముద్రం ఒడ్డున వైష్ణవి చైతన్య పడవపై కూర్చుని బాధపడుతుండగా.. ఆనంద్ దేవరకొండ తనని చేతులలోకి తీసుకుని ఓదార్చే ప్రయత్నం చేస్తున్నారు. పోస్టర్ చూస్తుంటే ఇది కూడా ఓ మంచి క్లాసిక్ లవ్ స్టోరీ అనేది అర్థమవుతోంది.

'బేబి' సినిమాను యూత్ ఫుల్ ఎమోషనల్ ఎంటర్ టైనర్‌గా రూపొందించి మెగాస్టార్ చిరంజీవి నుంచి సాధారణ ప్రేక్షకుల వరకు అందరి ప్రశంసలు అందుకున్న దర్శకుడు సాయి రాజేశ్ ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు అందిస్తున్నారు. ఈ సినిమాకు ఎస్‌కేఎన్‌తో కలిసి సాయి రాజేష్ ప్రొడ్యూసర్ గానూ వ్యవహరిస్తున్నారు. నూతన దర్శకుడు రవి నంబూరి ఈ సినిమాకు దర్శకత్వం వహించనున్నారు.

# శ్రీవిష్ణు హీరోయిన్‌కు అస్వస్థత



శ్రీవిష్ణు హీరోగా నటించిన 'రాజ రాజ చోర' సినిమాతో హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న నటి సునైన. సోషల్ మీడియాలో ఎంతో యాక్టివ్‌గా ఉండే ఈమె తాజాగా పెట్టిన ఓ పోస్ట్ నెటిజన్లను షాక్‌కి గురి చేసింది. ఇటీవల సునైనా చేతికి సెలైన్ పెట్టుకుని ఆస్పత్రి బెడ్‌పై పడుకుని ఉన్న ఫొటోను నెట్టింట షేర్ చేయడంతో ఆమె అభిమానులు ఆందోళనకు గురయ్యారు. ఆస్పత్రిలో చేరడానికి కారణం ఏంటనేది చెప్పలేదు కానీ త్వరలోనే స్ట్రాంగ్ అయ్యి తిరిగి వస్తాను' అని ఫొటో పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ చూసిన కొందరు నెటిజన్లు సునైన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కామెంట్స్ చేస్తున్నారు. వైరల్ ఫీవర్ కారణంగా ఆమె ఆస్పత్రిలో చేరిందని చెబుతున్నారు. 2005లో కథానాయికగా ఎంట్రీ ఇచ్చిన సునైన తమిళ చిత్రాల్లో ఎక్కువ నటించింది. తాజాగా ఆమె నటించిన చిత్రం 'రెజీనా'. 'అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతోంది.

## కేటీఆర్ మెచ్చిన నాయకుడు, జనం కోరుతున్న సేవకుడు

# భూక్యా జాన్సన్ రాథోడ్ నాయక్

- ఖానాపూర్ బీఆర్ఎస్ బరిలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్
- ఇప్పటికే నియోజకవర్గంపై పట్టు బిగించిన నాయకుడు
- ప్రజలు పిలిస్తే పలికే నేతగా ఎదుగుతున్న నాయక్



**ఖానాపూర్ (ప్రశ్న న్యూస్)** స్పెషల్ బ్యూరో భూక్యా జాన్సన్ రాథోడ్ నాయక్. ఈ పేరు వినంగానే అందరికీ తెలిసేది అతను మంత్రి కేటీఆర్ క్లోజ్ ఫ్రెండ్ అని మాత్రమే. కానీ రాజకీయాల్లోకి రాకముందు జాన్సన్ నాయక్ తెలంగాణ ఉద్యమకారుడు అని కొందరికే తెలుసు. ఉవ్వెత్తున ఎగసిన తెలంగాణ మలి దశ ఉద్యమంలో, అప్పటి ఉద్యమ నాయకుడు కేసీఆర్ సారథ్యంలోని ఆనాటి టీఆర్ఎస్ పార్టీకి విదేశాల నుంచి ఆర్థికంగా ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచిన పోరాట యోధుడు.

### తిమ్మాపూర్ తాండ వాసి..

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ తాండకు చెందిన భూక్యా శామ్యూల్ నాయక్, కేస్లీబాయి దంపతుల కుమారుడే ఈ భూక్యా జాన్సన్ నాయక్.

### ఉపాధ్యాయ దంపతుల పుత్రరత్నం..

తల్లిదండ్రులు ఇద్దరూ ఉన్నత విద్యావంతులే. పైగా ప్రభుత్వ







ఉపాధ్యాయులు. అవి జాన్సన్ విద్యార్థి రోజులు. ఈ క్రమంలో నిజాం కళాశాలలో బీఎస్సీ డిగ్రీ సీట్ వచ్చింది. దీంతో సూదుర ప్రాంతం నుంచి రాజధాని వెళ్లిన జాన్సన్ డిగ్రీ పూర్తి చేశారు.

### అమెరికాలో ఐటీ కంపెనీ..

అనంతరం ఉస్మానియా యునివర్సిటీలో కంప్యూటర్ అప్లికేషన్స్ డిప్లమా పూర్తి చేశారు. ఈ నేపథ్యంలోనే ఆస్ట్రేలియాలోని ఓ కార్పోరేట్ కంపెనీలో కొలువు దక్కించుకున్నారు. కొంత కాలం అక్కడ పనిచేశాక అమెరికాకు తరలివెళ్లారు. అనంతరం కాలిఫోర్నియాలో సాఫ్ట్ వేర్ ఐటీ కన్సల్టెన్సీ సంస్థను స్థాపించారు. ఈ మేరకు కొంత కాలం అమెరికాలోనే కొనసాగారు.

### స్నేహానికన్నా మిన్నా లోకాన లేదురా..

మంత్రి కేటీఆర్, జాన్సన్ నాయక్ మధ్య బలమైన స్నేహ బంధం ఉంది. తాను జాన్సన్ విద్యార్థి దశ నుంచే చాలా మంచి స్నేహితులమని కేటీఆర్ పలుసార్లు చెప్పేవారు. తామిద్దరం ఒకరిపై మరొకరం ఎంతో నమ్మకంగా ఉంటామని కేటీఆర్ అనేవారు. తనకు సమస్య వచ్చినప్పుడు నేను, నాకు సమస్య వచ్చినప్పుడు జాన్సన్ సహకరించుకుంటామని చెప్పారంటే నమ్మకమైన స్నేహానికి ఇది నిదర్శనంగా నిలుస్తోందని జనం అనుకుంటున్నారు.

### అనూహ్య రాజకీయ రంగప్రవేశం..

బీఆర్ఎస్ ప్రెసిడెంట్, సీఎం కేసీఆర్ 115 స్థానాలకు ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో అనూహ్యంగా చోటు దక్కించుకుని రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించారు. ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా అనూహ్యంగా భూక్యా జాన్సన్ నాయక్ టిక్కెట్ దక్కించుకోవడం విశేషం. గతంలో ఎన్ఆర్ఐ సెల్ టీఆర్ఎస్ పార్టీ ప్రతినిధిగా ఉద్యమంలో చురుగ్గా సేవలందించిన జాన్సన్, ఇప్పుడు స్వరాష్ట్రంలో నేరుగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి దిగారు. తనకు జీవితంలో కావాల్సినవన్నీ దేవుడు ఇచ్చాడని, ప్రజా సేవ చేయాలన్న బలమైన సంకల్పం మేరకే రాజకీయ అరంగేట్రం చేస్తున్నట్లు జాన్సన్ పలు సందర్భాల్లో స్పష్టం చేశారు.

### కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం..

తాను సర్వశక్తులు ఒడ్డి ఖానాపూర్ అసెంబ్లీ స్థానంలో గెలుస్తానని జాన్సన్ ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు పార్టీ అధినేత కేసీఆర్ కు ఖానాపూర్ ను గిఫ్ట్ గా అందిస్తానన్నారు. ఫలితంగా ఈ నియోజకవర్గం ఊహించనంత అభివృద్ధి జరుగుతుందని ఆయన ఆకాంక్షిస్తున్నారు. ఈ క్రమంలోనే ఎక్కడ పార్టీ ప్రచారం నిర్వహించినా, భవిష్యత్ లో ఖానాపూర్ చాలా వేగంగా అభివృద్ధి జరుగుతుందని ప్రజలందరినీ మెప్పించేందుకు కృషి చేస్తున్నారు.

### ఖనాపూర్ ప్రజలతో సత్సంబంధాలు..

అయితే టిక్కెట్ ఖరారుకు ఆరు నెలల ముందు నుంచే ఖానాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంపై జాన్సన్ ప్రత్యేక దృష్టి సారించారు. ఈ మేరకు పార్టీ కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొన్నారు. కేసీఆర్ ఆదేశం, కేటీఆర్ మార్గదర్శకంలో కుదిరినప్పుడల్లా సొంతంగానే పనులు చక్కదిద్దారు. ఖానాపూర్ ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపర్చుకున్నారు. క్రమంగా నియోజవర్గ ప్రజలకు దగ్గరయ్యారు. నిరంతంర క్యాడర్ కు అందుబాటులో ఉంటూ వచ్చారు. ఇటీవలే జరిగిన సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభకు ఊహించని రీతిలో జనసమీకరణ చేసి, సభ సక్సెస్ కావడంలో జాన్సన్ విశేష కృషి చేశారు.

### నియోజకవర్గంపై జాన్సన్ పట్టు..

ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా భూక్యా జాన్సన్ నాయక్ పేరును సీఎం కేసీఆర్ ప్రకటించగానే, ఆయన అనుచరగణం, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, సన్నిహితులు జాన్సన్ ఇంటి నుంచి తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీగా తరలివెళ్లారు. ఈ మేరకు తెలంగాణ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం టపాసులు కాలుస్తూ విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు. జన్నారం, ఉట్నూర్, ఖానాపూర్, కడెం, ఇంద్రవెల్లి మండలాల్లో జాన్సన్ వరుస పర్యటనలతో ప్రజల్లో నానుతున్నారు. నియోజకవర్గ స్థాయిలో జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీపీ, సర్పంచ్ సహా పార్టీ కార్యకర్తలందరితోనూ వ్యక్తిగతంగా అనుబంధం పెంచుకున్నారు. దీంతో నియోజకవర్గంపై పూర్తి స్థాయి పట్టు సాధించే దిశగా జాన్సన్ దూసుకెళ్తున్నారు.

### సమాజ సేవ చేస్తానని ముందుకొచ్చిండు..

ఆర్థిక సాధికారత, ఆర్థిక సమానత్వం సాధించిన తర్వాత కులం, మతం అన్ని పోతాయి. లెట్ అస్ ఫైట్ క్యాస్ట్ విత్ క్యాపిటల్ లో ఉన్న అర్థం అది. ఒకసారి సంపద సమకూరిన తర్వాత ఆటోమెటిక్ గానే అన్ని పోతాయి. దానికి గొప్ప ఎగ్జాంపుల్ ఇగో నా ఫ్రెండ్ ఇక్కడున్నాడు మా క్లాస్ మేట్ ఒకసారి లే. మావోడు, వాడి పేరు జాన్సన్ రాథోడ్. భూక్యా జాన్సన్ రాథోడ్ నాయక్. వాడు నాకు నిజాం కాలేజీలో క్లాస్ మేట్. నా కంటే చిన్నగా కనబడుతున్నడు అది వేరే విషయం గానీ. వాడు నా క్లాస్ మేట్ నిజాం కాలేజీల. ఇద్దరం కలిసి డిగ్రీ చదువుకున్నం.

### 60, 70 మందికి ఉద్యోగాలిస్తున్నడు..

వాడి కులం మతం నేను హైదరాబాద్ లో పుట్టి పెరిగిన నాకు కులం మతం గురించి పెద్దగా తెల్వది. వాడి రోజు ఎక్కడున్నడంటే ఈ మధ్యనే కలిసిండు మల్లా. మధ్యలో టచ్ లో లేం. ఈ మధ్యన అమెరికా పోతే, ఈ మధ్యన అంటే ఒక 6 ఏంట్ల కిందట రీ కనెక్ట్ అయినం. అమెరికాలో కాలిఫోర్నియాలో స్థిరపడ్డడు. బ్రహ్మాండంగా ఐటీ కన్సల్టెన్సీ కంపెనీ పెట్టుకున్నడు. ఇవాళ వాడే ఒక 60, 70 మందికి ఉద్యోగాలిస్తున్నడు. వాళ్ల అమ్మనాన్నను బాగా చూసుకుంటున్నడు. వాళ్లు అల్రెడీ మంచిగనే ఉన్నరు. ఇంకా బాగా చూసుకుంటున్నడు అనుకోండి. దాంతోపాటు వాడిప్పుడు నేను కూడా సమాజ సేవ చేస్తా అని వాడు కూడా ఇక్కడికి వచ్చిండు ఇప్పుడు.

పాయింట్ ఎందంటే అవకాశాలు కల్పించుకుని అవకాశాలను అందిపుచ్చుకుని ముంగదుకుపోతే ఆకాశమే హద్దుగా ఎవరైనా అచీవ్ చేయగల్గుతారు.

మరోవైపు టిక్కెట్ ప్రకటించి, బీఫామ్ అందించడంతో భూక్యా జాన్సన్ రాథోడ్ నాయక్ దూసుకెళ్తున్నారు. నియోజకవర్గంలోని మండలాలు, గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఈ మేరకు ఆత్మీయ సమ్మేళనాలను కొనసాగిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అన్ని వర్గాల ప్రజలతో మమేకమవుతుండటం ఈ సాఫ్ట్ వేర్ ఎమ్మెల్యేకి అదనపు బలంగా మారనుంది.

### ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా భవిష్యత్ నాయకుడు..

ఇప్పటికే ఖానాపూర్ అధికార పార్టీ అసెంబ్లీ టిక్కెట్ మీద పోటీ చేయనున్న జాన్సన్ నాయక్, గెలిచాక జిల్లా నేతగా ఎదిగే అవకాశముంది.

తక్కువ సమయంలోనే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో యువనేతగా పట్టు సాధించేందుకు వీలుంది. జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి జాన్సన్ లాంటి యువ నాయకుడి సేవలు, అందున ఉన్నత విద్యావంతమైన నేతకు ఉజ్వల భవిష్యత్ ఉందని పార్టీలోనూ జోరుగా చర్చ సాగుతోంది. షెడ్యూల్డ్ తెగలో పుట్టిన జాన్సన్ నాయక్ ఇప్పటివరకు ఓ ఐటీ ఇంజినీర్ గా, కన్సల్టెన్సీ అధినేతగా 100 మందికి నౌకర్లు ఇచ్చిన యజమానిగా అనుభవం గడించారు. కానీ జీవితంలో మొట్టమొదటిసారిగా రాజకీయాల్లోకి రావడమే కాకుండా తొలిసారే అసెంబ్లీకి వెళ్లేందుకు ప్రజా ఆశీర్వాదంతో ముందుకు కదులుతుండటం విశేషం.

## గాజాపై బాంబుల వర్షం..
## సేఫ్ జోన్లపై ఇజ్రాయెల్ దాడులు



**గాజాస్ట్రిప్ (ప్రశ్న న్యూస్)** హమాస్ లక్ష్యంగా ఇజ్రాయెల్ చేస్తున్న దాడులతో గాజా అల్ల కల్లోలంగా మారింది. లక్షలాది మంది పాలస్తీనియన్లు మానవతా సాయం కోసం ఎదురుచూస్తున్నా రు. హమాస్–ఇజ్రాయెల్ యుద్ధం మొదలైన తర్వాత ఇప్పటివరకు దాదాపు 10లక్షల మందికి పైగా పాలస్తీనియన్లు శరణార్థులుగా మారారు. దక్షిణ గాజా సురక్షితమని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో జరుగుతున్నది వేరు. గాజాలో సురక్షితమైన జోన్లు ఏవీ లేవని ఇ జ్రాయెల్ మిలటరీ అధికారిక ప్రతినిధి నిర్ దినార్ శుక్రవారం మీడియాతో చెప్పారు. ఇజ్రాయెల్ బాంబు దాడులపై ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేస్తున్నది. 'దక్షిణ గాజాలో పాలస్తీనియన్లు ఉండలేని పరిస్థితి ఏర్పడింది. గాజా అంతటా ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపిస్తోంది. ఉత్తర గాజాకు వెళ్లినవారంతా మళ్లీ తిరిగి వెనక్కి వస్తున్నారు' అని ఐరాస మానవ హక్కుల అధికార ప్రతినిధి రవీనా శ్యామ్‌దాసానీ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలు సమకూర్చిన సామగ్రితో కూడిన వాహనాలు ఈజిప్టు–గాజా సరిహద్దులోని రఫా క్రాసింగ్ వద్ద బారులు తీరాయి. దాదాపు 200 ట్రక్కుల్లో మూడు వేల టన్నులకుపైగా సామాగ్రి అక్కడికి చేరుకున్నట్టు సమాచారం. ఈ ట్రక్కులు శనివారం లేదా ఆ తర్వాత గాజాలోకి ప్రవేశించే అవకాశం ఉందని ఐక్యరాజ్య సమితి చీఫ్ ఆంటో నియె గుటెర్రస్ తాజాగా తెలిపారు. సహాయ సామాగ్రి వీలైనంత త్వరగా గాజాకు చేరుకునేలా సంబంధిత వర్గాలతో చర్చలు జరుపుతున్నట్టు ఐరాస మానవతా వ్యవహారాల విభాగం ప్రతినిధి ఒకరు మీడియాతో చెప్పారు. గాజాలోని ఖాన్‌యూనిస్‌లో పిల్లలు, మహిళలు, పురుషులు పెద్ద సంఖ్యలో గాయపడుతున్నారు. గాజా దక్షిణ సరిహద్దు వెంబడి వందలాది మందిని అంబులెన్సుల్లో స్థానిక దవాఖానకు తరలిస్తున్నారు. గాజాలో రెండో అతిపెద్ద దవాఖాన 'నాజర్ హాస్పిటల్' క్షతగాత్రులతో, శరణార్థులతో నిండిపోయింది.

## సోనియా గాంధీ బలిదేవత
## బతుకమ్మను అవమానిస్తే సహించం

### - ఎంఎల్‌ఎసి కవిత




**జగిత్యాల :** ప్రత్యేక రాష్ట్రం కోసం సీఎం కేసీఆర్ 2009లో దీక్ష చేస్తే ఇచ్చినటువంటి తెలంగాణను వెనక్కి తీసుకొని వందలాది బిడ్డల ప్రాణాలను తీసుకున్న ఇటలీ రాణి సోనియాగాంధీ బలిదేవత అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిప్పులు చెరిగారు. జీవన్ రెడ్డి కొంచెం సోయి తెచ్చుకొని మాట్లాడాలని కవిత సూచించారు. నన్ను క్వీన్ ఎలిజబెత్ రాణి అని పిలుచుడు కాదు.. నేను మీ ఇటలీ రాణిని కాదు. మీ ఇటలీ రాని లెక్క నేను వందలాది తెలంగాణ బిడ్డల ప్రాణాలను నేను బలి తీసుకోలేదు. మీరు దిగజారిపోయి హోదాను మరిచిపోయి తెలంగాణకు ప్రతీక అయినటువంటి బతుకమ్మను అవమానించినా కూడా నేను సంయమనంతో మాట్లాడుతున్నాను అని కవిత వ్యాఖ్యానించారు. జగిత్యాల ప్రజలు జీవన్ రెడ్డిని తప్పకుండా తిరస్కరిస్తారని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ బబ్బర్ షేర్ కాదు? ఆయన పేపర్ టైగర్ అని కవిత మండిపడ్డారు. మెట్‌పల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కవిత మాట్లాడుతూ.. నెహ్రూ కాలం నుంచి వాళ్ల కుటుంబానికి తెలంగాణతో అనుబంధం ఉందని రాహుల్ గాంధీ చెబుతున్నారని, తెలంగాణతో రాహుల్ గాంధీ కుటుంబానికి నమ్మకద్రోహపు అనుబంధం ఉన్నదని మండిపడ్డారు. 1969లో ప్రత్యేక తెలంగాణ కోసం పోరాటం చేసిన 369 మందిని తుపాకులతో కాల్చి చంపించిన చరిత్ర కాంగ్రెస్‌ది అని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ బిడ్డ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి గా ఉన్న అంజయ్యను రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ అవమానించారని చెప్పారు. సీఎం కేసీఆర్ చావు నోట్లో తల పెడితే 2009లో తెలంగాణ ఏర్పాటును ప్రకటించి మళ్లీ వెనక్కి తీసుకుంటే వందలాదిమంది బిడ్డల చావులకు సోనియాగాంధీ కారణమయ్యారని అన్నారు. ప్రజా పోరాటాలతోనే 2014లో తెలంగాణ వచ్చిందని స్పష్టం చేశారు. ఆ తర్వాత కూడా తెలంగాణ కోసం పార్లమెంటులో సహకారంగా ఒక్క మాట కూడా రాహుల్ గాంధీ మాట్లాడలేదని కవిత పేర్కొన్నారు. ఆయన రాహుల్ గాంధీ కాదు? ఎలక్షన్ గాంధీ. ఎన్నికలు రాగానే అనుబంధము, కుటుంబము, మన్నుమశానం అని చెబుతున్నారు. తెలంగాణకు చెందిన ఏడు మండలాలను ఆంధ్రలో కలిపినప్పుడు, హైకోర్టు కావాలని మేము పార్లమెంట్‌లో పోరాటం చేసిననాడు, విభజన హామీల్లో ఒక్క హామీని కూడా బీజేపీ ప్రభుత్వం నెరవేర్చకపోతే, కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించకపోతే, రాహుల్ గాంధీ ఎక్కడున్నారు? ఎందుకు మాట్లాడలేదు ? మాట్లాడే మనసు ఎందుకు రాలేదు ? అని కవిత ప్రశ్నల వర్షం కురిపించారు. పార్లమెంటులో సోనియాగాంధీ ఆంధ్రకు రావలసిన హక్కుల గురించి మాట్లాడారు కానీ తెలంగాణ హక్కుల పై మాత్రం మాట్లాడలేదని కవిత ఎండగట్టారు. పార్లమెంటులో తెలంగాణను నరేంద్ర మోదీ అవమానం చేసినప్పుడు రాహుల్ గాంధీ, సోనియాగాంధీ సభలోనే ఉన్నా కూడా అభ్యంతరం చెప్పలేదని గుర్తు చేశారు. ఇటువంటి రాహుల్ గాంధీ మనకు కావాలా లేదా కేసీఆర్ కావాలా అన్నది ప్రజలు ఆలోచించాలని ప్రశ్నించారు. తెలంగాణ కోసం సీఎం కేసీఆర్ ఆనాడు దీక్ష చేశారు. ఆంధ్ర సొమ్ములతో ఉద్యమ సమయంలో జరిగిన ఎన్నికల్లో మద్యం, డబ్బులను అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి విచ్చలవిడిగా పంపిణీ చేయించారు. ఇదే కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి సీఎం కేసీఆర్‌పై పోటీ చేస్తే కేసీఆర్‌ను ప్రజలు కడుపులో పెట్టుకొని కాపాడుకున్న విషయం వాస్తవం కాదా? 2009లో 11 రోజులు చావు నోట్లో తలపెట్టి సీఎం కేసీఆర్ సాధించుకొచ్చిన తెలంగాణని వెనక్కి తీసుకున్నటువంటి బలిదేవత ఇటలీ రాణి సోనియాగాంధీ అని ధ్వజమెత్తారు. బతుకమ్మ మీద గౌరమ్మ బదులు ఇంకేదో పెట్టుకుని పండగ చేసుకుంటామని కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి మాట్లాడుతున్నారు. ఆయన వయస్సు ఏంది? ఆయన మాట్లాడుతున్న మాటలు ఏంది? ఆయన స్థాయి, గౌరవం ఏంది? ఒక్క ఎన్నిక గెలవడానికి ఇంత దిగజారి మాట్లాడుతారా? ఇంత అవమానం చేస్తారా? ఉద్యమ సమయంలో నిర్బంధం ఉన్న కాలంలో ఆడబిడ్డలు సగర్వంగా ఆత్మ గౌరవానికి ప్రతీక అని నెత్తిమీద పెట్టుకుని మోసినటువంటి బతుకమ్మను అవమానించిన జీవన్ రెడ్డిని పక్కన పెట్టుకొని రాహుల్ గాంధీ జగిత్యాలలో ముచ్చట్లు చెప్పారు అని నిప్పులు చెరిగారు.

# ఛత్తీస్‌గఢ్‌లో హోరాహోరీ పోరు

**రాయ్‌పూర్ (ప్రశ్న న్యూస్):** ఛత్తీస్‌గఢ్ శాసనసభ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్, విపక్ష బీజేపీ హోరాహోరీగా పోరాడుతున్నాయి. మళ్లీ నెగ్గాలన్న కృతనిశ్చయంతో ఉన్న కాంగ్రెస్ వ్యూహాలకు ప దును పెడుతోంది. గత ఐదేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ము ఖ్యమంత్రి భూపేశ్ బఘేల్‌కు ఉన్న జనాదరణెళి తమ పార్టీని మళ్లీ గెలిపిస్తుందని కాంగ్రెస్ నేతలు ఆత్మవిశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. కంచుకోట ఛత్తీస్‌గఢ్ తమ చేజారిపోయే ప్రసక్తే లేదని అంటు న్నారు. మరోవైపు రాష్ట్రంలో ఈసారి ఎట్టిపరిస్థితుల్లోనూ అధికార పీఠం దక్కించుకోవాలన్న పట్టుద లతో బీజేపీ నాయకులు ప్రచారం ముమ్మరం చేశారు. భూపేశ్ బఘేల్ ప్రభుత్వంపై ప్రజలు ఆగ్ర హంతో ఉన్నారని, వారంతా తమనే ఆదరిస్తారని బీజేపీ నేతలు చెబుతున్నారు. ప్రచారం హోరెత్తి స్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో ఆమ్ ఆద్మీ పార్టీతో సహా ఇతర చిన్నాచితక పార్టీలు సైతం అదృష్టం పరీక్షిం చుకుంటున్నాయి. రాష్ట్రంలో 90 అసెంబ్లీ స్థానాలున్నాయి. కొన్ని సీట్లయినా గెలుచుకొని కింగ్‌మే కర్ కావాలని చిన్న పార్టీలు ఆరాటపడుతున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్‌కు 15 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత 2018లో అధికారం లభించింది. విపక్ష బీజేపీ మొదట్లో బలహీనంగా ఉన్నట్లు కనిపించినా ఎన్నికలు సమీపించేకొద్దీ బలం పుంజుకుం టోంది. అధికార కాంగ్రెస్‌కు సవాలు విసురుతోంది. ప్రభుత్వ పథకాల అమల్లో అవినీతి, కుంభకో ణాలు, బుజ్జగింపు రాజకీయాలు, మత మారి?పడులను ప్రధానంగా తెరపైకి తీసుకొస్తూ బఘేల్ ప్రభుత్వాన్ని ఇరుకునపెడుతోంది.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కచ్చితంగా విజయం సాధిస్తుందని ఏడాది క్రితం వరకూ బల్లగుద్ది మరీ చెప్పిన విశ్లేషకులు ఇప్పుడు ఆ సాహసం చేయలేకపోతున్నారు. బీజేపీకి విజయావకాశాలు మెరుగ య్యాయని పరోక్షంగా అంగీకరిస్తున్నారు. బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచార వ్యూహం మార్చారు. కాంగ్రెస్ అవినీతిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నారు. మరీ ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్‌పై ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించారు. మోడీ గత మూడు నెలల్లో నాలుగు బహిరంగ సభల్లో పాల్గొన్నారు. అమిత్ షా తరచుగా ఛత్తీస్‌గఢ్‌లో పర్యటిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో చోటుచేసుకున్న అవినీతిని ఎండగడుతున్నారు. తాము అధికారంలోకి రాగానే బఘేల్ ప్రభుత్వ అవినీతిపై విచారణ జరిపిస్తా మని నరేంద్ర మోడీ హామీ ఇచ్చారు. రాష్ట్ర బీజేపీ నేతల మధ్య విభేదాలను పరిష్కరించి, గెలుపు దిశగా నడిపించడానికి మోదీ, షా ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ ఞూష్ట్రంలో ప్రధానంగా పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే ఉంటుంది. గత ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ పెద్దగా ప్రభావం చూపలేకపోయింది.

ఈ ఎన్నికల్లో కొన్ని సీట్లు గెలిచి, అసెంబ్లీలో అడుగు పెడతా మని ఆ పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. అసెంబ్లీలో తమ ప్రాతినిధ్యం తప్పనిసరిగా ఉంటుంద ని చెబుతున్నారు. ఎన్నికల్లో సర్వ ఆదివాసీ పార్టీ, గోండ్వానా గణతంత్ర పార్టీ కూడా పోటీ పడుతు న్నాయి. రాష్ట్ర జనాభాలో 32 శాత మంది గిరిజనులు ఉన్నారు. వారి ఓట్లపై అన్ని పార్టీలు ఆశలు పెట్టుకున్నాయి. రాష్ట్రంలో మొత్తం 90 అసెంబ్లీ సీట్లకు గాను 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ ఏకంగా 68 సీట్లు గెలుచుకొని జయకేతనం ఎగురవేసింది. బీజేపీకి కేవలం 15 సీట్లు లభించాయి. మాజీ సీఎం అజిత్ జోగీ స్థాపించిన జనతా కాంగ్రెస్ ఛత్తీస్‌గఢ్(జే)కు ఐదు సీట్లు దక్కాయి. బీఎస్పీ రెండు స్థానా లు గెలుచుకుంది. ఈసారి ఎన్నికల్లో 75 సీట్లను తన ఖాతాలో వేసుకోవాలని కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుంది.



Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588